TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక




శుక్రవారం ఫిబ్రవరి 20, 2026 | సంపుటి :01 | సంచిక :33 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar,

# మన ఆలోచనలకు అందనంతగా ఎఐ

- మానవ అభివృద్ధిలో ఎఐది కీలక భూమిక
- భారత్‌లో ఎఐ పురోభివృద్ధి చరిత్రగా నిలుస్తుంది
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు లో ప్రధాని మోడీ

2లో



## నెవిటేర్ ఎఫెక్ట్.. విమాన సర్వీసులకు అంతరాయం



2లో

దిల్లీ, ముంబయి సహా దేశవ్యాప్తంగా ఉన్న పలు ఎయిర్‌పోర్టుల్లో విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. దాంతో వందలమంది ప్రయాణికులు ఇబ్బందికి గురయ్యారు.

## ఉప్పాడ మత్స్యకారుల అభ్యున్నతికి ప్రణాళిక సిద్ధం: పవన్ కల్యాణ్



పిఠాపురం: ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార సోదరుల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా సమగ్ర ప్రణాళికను రూపొందించినట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ ప్రణాళికలకు రూపొందించినట్లు చెప్పారు. "గతేడాది అక్టోబర్ 9వ తేదీన కాకినాడ కలెక్టరేట్‌లో మత్స్యకారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు అన్వేషించాం. తీర కాలుష్య నివారణ, కోత నివారణ, మత్స్య సంపద వృద్ధి, అధునాతన పద్ధతుల్లో వేట, మార్కెటింగ్ సదుపాయాలు, ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ, ఇలా మత్స్యకారుల జీవితాలకు భద్రత, భరోసా కల్పించేందుకు అవసరమైన ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ ప్రణాళికలో పొందుపర్చాం. గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపర్చడంతోపాటు వ్యవసాయ అభివృద్ధి, ప్రత్యామ్నాయ ఉపాధి కల్పన తదితర అంశాలను కూడా పరిగణలోకి తీసుకున్నాం" అని ఆయన అన్నారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు, మెరైన్ ఫిషరీస్ నిపుణులు, జిల్లా అధికారుల సహకారంతో రూపొందించిన ఈ ప్రణాళికను త్వరలో పిఠాపురం పర్యటనలో ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నిర్దిష్ట లక్ష్యంతో రూపొందించిన ప్రణాళిక - ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని అన్నారు.



# ప్రజల తెలంగాణ లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణ

- సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంపై సిఎం, మంత్రులకు అభినందన
- తెలంగాణ కాంగ్రెస్ నేతల సమావేశంపై ఎక్స్ వేదికగా ఖర్గే వెల్లడి
- కాంగ్రెస్ అగ్రనేతలతో రెండుగంటలపాటు సిఎం, మంత్రుల భేటీ
- మేడారం జాతర నిర్వించినందుకు మంత్రి సీతక్కకు ప్రత్యేక అభినందనలు

సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 'ప్రజల తెలంగాణ' లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణను రూపొందించినట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం అందించడం తమ ప్రధాన సంకల్పమని ఆయన వెల్లడించారు. ఢిల్లీలోని మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ కాంగ్రెస్‌కు సంబంధించిన కీలక సమీక్ష సమావేశం జరిగింది. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, దామోదర రాజనర్సింహా, అడ్లూరి లక్ష్మణ్, అజహరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్ట్, పార్టీ ప్రస్తుత పరిస్థితులు, ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభినందించారు. ముఖ్యంగా తెలంగాణ మున్సిపల్ ,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఘనవిజయం నేపథ్యంలో ఈ సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నామని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మల్లికార్జున ఖర్గే తన అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించిందని, రాష్ట్ర నాయకులు, మంత్రులతో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా తదుపరి కార్యాచరణపై చర్చించామని, సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం అనే లక్ష్యాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడి ఆకాంక్షలను సాకారం చేస్తూ సమగ్ర తెలంగాణ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.

2లో..

## వైకాపా సభ్యులు క్షమాపణ కోరి లెంపలేసుకోవాలి: అచ్చెన్నాయుడు



2లో

## హెరిటేజ్ చీజ్ ప్యాకెట్ చూపించి వైకాపా పరువు పోగొట్టుకుంది: బీఆర్ నాయుడు



2లో

# కృత్రిమ మేధ ఆవిష్కరణలకు వేదికగా తెలంగాణ



- ఏఐ యూనివర్సిటీ, ఏఐ హబ్‌ల ఏర్పాటుకు బడ్జెట్ కేటాయింపులు
- ఇంపాక్ట్ సమ్మిట్ రౌండ్ టేబుల్ సమావేశంలో శ్రీధర్ బాబు

కృత్రిమ మేథకు సంబంధించిన నూతన ఆవిష్కరణల వేదికగా నిలుస్తున్న తెలంగాణా రాష్ట్రం అమెరికా పెట్టుబడిదారులకు అనేక అవకాశాలను కల్పిస్తోందని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రతిష్టాత్మక 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్-2026' లో భాగంగా దేశ రాజధానిలో అమెరికా- ఇండియా వాణిజ్య మండలి ప్రతినిధులతో జరిగిన రౌండ్ టేబుల్ సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేసారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యున్నత టెక్నాలిజి ఎకోసిస్టం రాష్ట్రంలో నూతన అవకాశాలను సృష్టించిందని శ్రీధర్ బాబు తెలిపారు.

2లో..

## హెరిటేజ్‌ను బద్నాం చేయడమే జగన్ పని

- పదేపదే అబద్ధాలు చెప్పడం జగన్‌కు అలవాటు
- జగన్‌కున్న రోగాన్ని గూగుల్ కూడా చెప్పలేకపోతోంది
- మీడియా సమావేశంలో హోంమంత్రి అనిత విమర్శలు



**అమరావతి,ఫిబ్రవరి19**

హెరిటేజ్ క్లీన్ చిట్‌లో ఉన్న సంస్థ అని, ఆ సంస్థలో ఏదో జరిగిపోతోందని ప్రజలను జగన్ తప్పుదోవ పట్టిస్తున్నారని హోం మంత్రి అనిత అన్నారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. చెప్పిన అబద్ధాన్ని పదే పదే మూడు గంటలపాటు చెప్పినందుకు జగన్‌కు గిన్నిస్ రికార్డు ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు. హెరిటేజ్ సంస్థపై బురద చల్లడమే పనిగా కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేకపోయారని అన్నారు. ఇందాపూర్ డెయిరీ నుంచి హెరిటేజ్ సంస్థ కొన్ని ఉత్పత్తులు కొనుగోలు చేస్తే తప్పేంటని ప్రశ్నించారు. హెరిటేజ్ ఇప్పటి వరకు ఏ సంస్థకు నెయ్యి సరఫరా చేయలేదని స్పష్టం చేశారు.

2లో..

# బీటీ రహదారి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే బాలకృష్ణ



2లో

లేపాక్షి: శ్రీ సత్యసాయి జిల్లా లేపాక్షి మండలం మానేపల్లి-గౌరిగానిపల్లి బీటీ రహదారి నిర్మాణ పనులకు హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ భూమిపూజ చేశారు. రూ.2.60 కోట్ల వ్యయంతో ఈ రహదారి నిర్మాణాన్ని చేపట్టనున్నారు. పులమతి చెరువులో హంద్రీనీవా జలాలకు జలహారతి ఇచ్చారు. అనంతరం కొత్తపల్లి నుంచి నాగేపల్లి రహదారికి భూమిపూజ చేశారు.

# సంపాదకీయం

## రెక్కలు విరిగిన విద్యార్థి విప్లవాలు

నిన్న బంగ్లాదేశ్‌లో, మొన్న మయన్మార్‌లో ముగిసిన, మరో పక్షం రోజుల్లో నేపాల్‌లో జరగనున్న పార్లమెంటరీ ఎన్నికలు దక్షిణాసియా రాజకీయ మనఃస్థితిని నిర్దేశిస్తున్నాయి. ఈ మూడు పార్లమెంటరీ ఎన్నికలు కేవలం ప్రజాస్వామిక పరివర్తనలు మాత్రమే కాదు, అవి విద్యార్థుల తిరుగుబాటుతో సుదీర్ఘంగా కొనసాగిన రాజకీయ అల్లకల్లోల పరిస్థితుల నుంచి పర్యవసించిన చరిత్రాత్మక సంఘటనలు.

బంగ్లాదేశ్‌లో ఇస్లామిక్ ఛాత్ర శిబిర్, జాతీయోబాదీ ఛాత్రదళ్ నాయకత్వంలో యువజనులు షేక్ హసీనా నాయకత్వంలోని అవామీలీగ్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. షేక్ హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజ్వరిల్లిన తిరుగుబాటులో యువనేతలు నహీద్ ఇస్లాం, సర్జిస్ ఆలం కీలకపాత్ర వహించారు. మయన్మార్‌లో సైనిక ప్రభుత్వాన్ని శాసనోల్లంఘన ఉద్యమం ద్వారా ప్రతిఘటించడంలో విశ్వవిద్యాలయ విద్యార్థులు అగ్రగాములుగా నిలబడ్డారు. ప్రజాస్వామ్య అనుకూల శక్తులు అయిన నేషనల్ లీగ్ ఫర్ డెమోక్రసీతోను, నేషనల్ యూనిటీ గవర్నమెంట్ లోని ప్రజాస్వామ్యవాదులతోను విద్యార్థులు కలసికట్టుగా, 2021లో కుట్రతో అధికారాన్ని కైవసం చేసుకున్న సైనికాధికారులను తీవ్రంగా వ్యతిరేకించారు.నేపాల్‌లో ఉవ్వెత్తున ఎగసిన జెన్--జీ యువజనుల నిరసనలు ప్రభుత్వ వ్యవస్థలోను, సమాజంలోను పెచ్చరిల్లిపోయిన అవినీతిని ప్రతిఘటించి, నిర్మూలించడమే లక్ష్యంగా జరిగాయి. 2008 అనంతరం నేపాల్ రాజకీయాలలో చరిత్ర తిరస్కృతికి గురైన రాజరిక కాలం నాటి కులీన వర్గాలే మళ్లీ పెత్తందారులు కావడాన్ని జెన్--జీ తరం సహించలేకపోయింది. నేపాల్ చరిత్రాత్మక ఉద్యమాల (1990 జన్ ఆందోళన్, 2006 పీపుల్స్ మూవ్‌మెంట్ మొదలైనవి) వలే కాకుండా జెన్--జీ యువజనుల సమీకరణ చాలా నిష్పాక్షికంగా జరిగింది. సామాజిక మాధ్యమాల ద్వారా అపూర్వరీతిలో జెన్--జీ నిరసనకారుల మధ్య సమన్వయం సాధ్యమయింది. రాబోయే ఎన్నికలలో సంప్రదాయ రాజకీయవర్గాలను వ్యతిరేకిస్తున్న శక్తులను పటిష్ఠపరచడంలో యువ ఉద్యమకారులు తీవ్ర కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా 2022లో ఖాట్మండ్ మేయర్ పదవికి ఎన్నికైన స్వతంత్ర అభ్యర్థి బాలెన్ షాకు పూర్తి మద్దతునిస్తున్నారు. సంప్రదాయేతర రాజకీయ శక్తుల వైపు జెన్--జీ మొగ్గు చూపుతోందనడానికి ఇది స్పష్టమైన తార్కాణం. అయితే నేపాల్‌లో జెన్--జీ నిరసనకారులు దేశవ్యాప్త యువజన పార్టీగా సంఘటితం కాలేదు. ఈ మూడు దేశాల-- బంగ్లాదేశ్, మయన్మార్, నేపాల్-- లోను యువజనుల నిరసనలు, ఉద్యమాల తరువాతనే ఎన్నికలు జరగడం గమనార్హం. రాజకీయ మార్పులను సాధించడంలో విద్యార్థి ఉద్యమాల ప్రభావశీలతను అది ధ్రువీకరిస్తోంది. ఈ విద్యార్థి ఉద్యమాలు ప్రభుత్వాలను కూల్చివేయడంలో విజయవంతమవుతున్నాయి, సందేహం లేదు. కొత్త పాలకులను ఎన్నుకునేందుకు ఎన్నికల నిర్వహణను అనివార్యం చేయగలుగుతున్నాయి. తీరా ఎన్నికల అనంతరం అధికార వ్యవస్థలను కైవసం చేసుకుంటున్నది మాత్రం సువ్యవస్థిత పార్టీలు, సంప్రదాయ రాజకీయ శక్తులే కావడం విస్మరించలేని వాస్తవం.విద్యార్థి ఉద్యమాల ప్రభావశీలతకు, వాటి రాజకీయ లక్ష్యాల సాధనకు మధ్య ఉన్న అంతరానికి నేషనల్ సిటిజన్స్ పార్టీ (ఎన్‌సీపీ) ఒక తాజా ఉదాహరణ. బంగ్లాదేశ్‌లో విద్యార్థుల తిరుగుబాటు నుంచి ప్రభవించిన ఈ పార్టీ కన్వీనర్ నహీద్ ఇస్లాం ఇటీవలి పార్లమెంటరీ ఎన్నికలలో ఢాకా నుంచి విజయం సాధించారు. ఢాకాతో పాటు కేవలం అయిదు స్థానాలలో మాత్రమే ఎన్‌సీపీ విజయం సాధించింది. ఈ యువ విప్లవకారులు ఒక సంఘటిత రాజకీయశక్తిగా ఎందుకు ప్రభవించలేకపోయారు? హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారి పోరాటం ఒక తరం మార్పుకు ఆరంభంగా కనిపించింది. అయితే అది ఆరంభంగానే మిగిలిపోయింది. ఎన్నికల పోరాటంలో సంపూర్ణ విజయంగా పర్యవసించలేదు.. బంగ్లా విద్యార్థుల పోరాటం సువ్యవస్థిత పాలక వర్గాలను కదిలించి వేసింది. అయితే వారిని పూర్తిగా రంగం నుంచి తొలగించలేకపోయింది. తారీఖ్ రెహ్మాన్ నాయకత్వంలో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ మళ్లీ ఢాకాలో అధికారానికి వచ్చింది. బంగ్లా సంప్రదాయ పాలక పార్టీలలో అది ఒకటి. మౌలికంగా ప్రగతిశీల కొత్త శక్తులేవీ అధికారానికి రాలేదు.ఇటీవలే ముగిసిన మయన్మార్ ఎన్నికలలో కూడా ఇటువంటి పరిణామాలే చోటుచేసుకున్నాయి. సైన్యం మద్దతు ఉన్న యూనియన్ సాలిడారిటీ అండ్ డెవలప్‌మెంట్ పార్టీ (యూఎస్‌డీపీ) నిర్ణయాత్మక విజయం సాధించింది. విద్యార్థుల క్రియాశీలత పార్లమెంటరీ పోరాట పద్ధతులుగా పరిణమించలేదు. చారిత్రకంగా మయన్మార్‌లో ప్రభావశీల పౌర రాజకీయ శక్తి నేషనల్ లీగ్ ఫర్ డెమోక్రసీ. కుట్రతో అధికారంలోకి వచ్చిన సైనికాధికారులు ఆ ప్రజాస్వామిక సంస్థను పూర్తిగా అణచివేశారు. ఆంగ్‌సాన్ సూకీపైనే ఆధారపడి ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని అభివృద్ధి పరచుకోవడంలో ఎన్‌ఎల్‌డీ విఫలమవడం కూడా దాని అణచివేతకు దారితీసింది. సూకీ అధికారంలోకి వచ్చిన తరువాత, 1988 విప్లవంలో ప్రముఖ పాత్ర వహించిన విద్యార్థినాయకులు ఎవరినీ ఆమె ఏ విధంగానూ ప్రోత్సహించలేదు.

## ప్రజల తెలంగాణ లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణ

మొదటి పేజీ తరువాయి

సుమారు 2 గంటలపాటు భేటీ కొనసాగింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సీఎం, మంత్రులు, నాయకులతో సమగ్ర సమీక్ష నిర్వహించాం. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం చేయడంతో పాటు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నాం. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం అని ఖర్గే పేర్కొన్నారు. ఈ సమావేశంలో మేడారం జాతరను ఘనంగా నిర్వహించినందుకు మంత్రి సీతక్కను కాంగ్రెస్ అగ్రనేతలు అభినందించారు. ఆదివాసీల అతిపెద్ద జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతరపై సుమారు పది నిమిషాల పాటు చర్చ జరిగింది. సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ.. మేడారం జాతర చరిత్ర, ప్రాశస్త్యం గురించి మంత్రి సీతక్కను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమ్మక్క-సారలమ్మల పోరాట గాథను ఖర్గే, రాహుల్ ఆసక్తిగా విన్నారు. సమ్మక్క ? సారలమ్మల చరిత్రను దేశవ్యాప్తంగా చాటేందుకు సినిమా తీయాలని రాహుల్ గాంధీ సూచించారు. పార్టీ సమావేశంలో మంత్రి సీతక్క, రాహుల్ గాంధీ మధ్య సరదా సంభాషణ జరిగింది. మేడారం జాతరకు ఆహ్వానిస్తే తాము తప్పకుండా హాజరయ్యేవారమని రాహుల్ గాంధీ అన్నారు. 'ఆహ్వానిస్తే తాను కూడా తల్లుల దర్శనానికి వచ్చే వాడిని' అని మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. అయితే సమయాభావం వల్ల వ్యక్తిగతంగా ఆహ్వానించలేకపోయినట్లు మంత్రి సీతక్క వివరించారు. వచ్చే జాతరకు తప్పకుండా అధికారిక ఆహ్వానం అందిస్తామని సీతక్క అన్నారు. 'ఆహ్వానం అందితే తప్పకుండా వస్తాము' అని రాహుల్ గాంధీ, ఖర్గే హామీ ఇచ్చారు.

## అప్పుల లెక్కలోనూ బాబు అసత్యాల ప్రచారం

మొదటి పేజీ తరువాయి

**నాహయాంలో రాష్ట్ర అప్పు రూ.7లక్షల 21 వేల 918 కోట్లు**

**రూ.9లక్షల 74 వేల కోట్లు అని చంద్రబాబు తప్పుడు ప్రచారం**

**వైకాపా అధినేత, మాజీ సిఎం జగన్ మండిపాటు**



అప్పుల లెక్కల్లో కూడా చంద్రబాబు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని వైకాపా అధినేత, మాజీ సిఎం జగన్ మండిపడ్డారు. 2014 కల్లా అప్పులు రూ.లక్షా 47 వేల 717 కోట్లని.. బాబు దిగిపోయే నాటికి రూ.3లక్షల 90 వేల 247 కోట్ల అప్పులు చేశారని మాజీ సీఎం జగన్ అన్నారు. తాము దిగిపోయే నాటికి రాష్ట్ర అప్పు రూ.7లక్షల 21 వేల 918 కోట్లని.. కానీ.. రూ.9లక్షల 74 వేల కోట్లు అని చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వెల్లడించారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉంటూ ఇలా తప్పుడు ప్రచారాలు చేయవచ్చా అని ప్రశ్నించారు. తాజాగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ సీఎం జగన్ మాట్లాడుతూ.. 50 ఏళ్లకే పెన్షన్ అని మరొక హామీ ఇచ్చారని.. రాష్ట్రంలో 50 నుంచి 59

ఏళ్ల లోపు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు 20 లక్షల మంది ఉన్నారన్నారు.. ఈ మూడు బ్జడెట్లలో మూడు ప్రధాన హామీలకు అతీగతీ లేదన్నారు.. సూపర్ ఎ÷-లాప్ అయిన సినిమా చూపించి సూపర్ హిట్ అని ఎలా అంటారని ప్రశ్నించారు.. ప్రతీ నెల పబ్లిక్ మీటింగ్ పెట్టి ప్రతీ మీటింగ్‌కి 25 వేల పెన్షన్లు కట్ చేస్తున్నారు.. 2024 మార్చి నాటికి రాష్ట్రంలో పెన్షన్లు 66,34,372.. ఈనెల చంద్రబాబు ఇచ్చిన పెన్షన్లు 60, 96,108.. ఐదు లక్షలకు పైగా పెన్షన్లు కట్ చేశారు.. ఈనెల ఇచ్చిన మొత్తం 2,632 కోట్లు.. ఏడాదికి కావాల్సింది 31,584 కోట్లు.. ఈ ఏడాది బ్జడెట్ పెన్షన్ కోసం చేస్తున్న ఖర్చు 27, 719 కోట్లు.. ఈ డబ్బు మొత్తం 53, 50, 115 పెన్షన్లకు మాత్రమే సరిపోతుంది.. మరి మిగతావాళ్ళవి ఏం చేస్తారు.. దాదాపు ఏడు లక్షల పెన్షన్లకు కేటాయింపులు ఎలా చేస్తారు.. తల్లికి వందనం పేరిట మరో మోసం.. రాష్ట్రంలో జఆఎ÷ూఇ డేటా ప్రకారం మా హయాంలో బడికి పోయే పిల్లలు 87, 41,885 పిల్లలు.. ఒక్కొక్కరికీ 15 వేల చొప్పున ఇస్తే 13, 112 కోట్లు ఖర్చు అవుతుంది.. ఇప్పటివరకు ఇచ్చింది కేవలం 8,456 కోట్లు.. దాదాపు 20 లక్షల మంది పిల్లలకు ఎగగొట్టారు.. ఉచిత బస్సు పథకం ద్వారా రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడకు అయినా వెళ్లవచ్చు అని చెప్పారు.. ఏపీఎస్ఆర్టీసీలో 16 రకాల సర్వీసులు ఉంటే 5 సర్వీసులకు పరిమితం చేశారు.. ఉచిత గ్యాస్ అని మరో మోసం.. రాష్ట్రంలో మొత్తం గ్యాస్ కనెక్షన్స్ 1.59 కోట్లు.. ఒక్కొక్కరికి మూడు సిలిండర్లు ఇస్తామన్నారు.. ఏడాదికి మొత్తం నాలుగు వేల కోట్లు ఇవ్వాల్సి ఉండగా బ్జడెట్‌లో కేటాయించింది 2600 కోట్లు.. గ్యాస్‌లో కూడా బాకీ పెట్టారు.. వ్యవసాయ రంగానికి అన్నదాత సుఖీభవ అన్నారు.. మా హయాంలో చెప్పిన దాని కన్నా పెంచి ఇచ్చాం.. కేంద్రం ఇచ్చేది కాకుండా మేము 20 వేలు ఇస్తామని చెప్పారు.. 10,717 కోట్లు ఏడాదికి రైతులకు అన్నదాత సుఖీభవ పథకానికి ఇవ్వాలి.. మొత్తం రెండేళ్లకు ఒక్కొక్కరికీ 40 వేలు ఇవ్వాల్సి ఉండగా కేవలం 10 వేలు ఇచ్చారు.. చాలా మందికి పథకం ఎగరగొట్టారు.. వ్యవసాయ మంత్రి 6300 కోట్లు ఇచ్చామని అబద్దాలు చెప్తున్నారు.. 21 వేలు ఇవ్వాల్సి ఉంటే నాలుగు వేల కోట్లు ఇచ్చారు.. వరుసగా మూడవ బడ్జెట్ లో కూడా కౌలు రైతుకు సున్నా.. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక 17 సార్లు విపత్తులు సంభవించాయి.. చంద్రబాబు పంటలకు క్రాప్ ఇన్సూరెన్స్ పథకం అందుబాటులో లేకపోవటంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.. వైసీపీ హయంలో క్రమం తప్పకుండా ప్రీమియం చెల్లించడం వల్ల 54.55 లక్షల మంది రైతులకు జరిగిన మేలు 7802 కోట్లు.. గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.. ఏ పంటకు ధర లేకపోయినా ప్రభుత్వం చేసింది శూన్యం.. మా హయంలో 3000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి తెచ్చాం.. ప్రతీ పంటకు గిట్టుబాటు ధర నిర్ణయించాం..'అని మాజీ సీఎం జగన్ అన్నారు.

## హెరిటేజ్‌ను బద్నాం చేయడమే జగన్ పని

మొదటి పేజీ తరువాయి

జగన్‌తో సహవాసం చేసే సరికి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు నెయ్యికి, చీజ్‌కు తేడా తెలియకుండా పోయిందని ఎద్దేవా చేశారు. ' హెరిటేజ్‌పై జగన్ చెప్పింది అవాస్తవమని ఆయనకూ తెలుసు. మేం నిజాలు చెప్పినా జగన్‌కు అర్థం కాదు. అందుకే ప్రజల ముందు అన్ని విషయాలు బయటపెడుతున్నాం. 3 గంటల ప్రెస్‌మీట్ పెట్టి కల్తీ జరిగిందని చెప్పిన వ్యక్తి.. బాబాయ్ హత్యపై ఎందుకు నోరెత్తలేదు. నెయ్యి కల్తీపై చర్చకు సిద్ధమని ఎందుకు చెప్పలేకపోతున్నారు. ఈ వ్యవహారంపై మాట్లాడలేకే.. సంబంధం లేని హెరిటేజ్ అంశాన్ని తీసుకొచ్చారు. వీక్షకుల దృష్టిని ఆకర్షించేందుకే జగన్ మాట్లాడుతారు తప్ప.. ఆయన దగ్గర ఏ ఆధారాలూ ఉండవని, ఆయన చెప్పేది వాస్తవం కాదని వెల్లడించారు. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ఉన్న రోగం ఏంటో గూగుల్ కూడా చెప్పలేకపోతోందని హోంమంత్రి అనిత వ్యంగ్యాస్త్రాలు సంధించారు. వైఎస్ జగన్ ఒరిజినల్ హ్యాబిట్యుయల్ క్రిమినల్ అని అన్నారు. చెప్పిన అబద్దాన్ని పదే పదే 3 గంటలు ప్రెస్ మీట్‌లో చెప్పినందుకు గిన్నిస్ రికార్డు కూడా ఇవ్వొచ్చంటూ ఎద్దేవా చేశారు. హెరిటేజ్ ఇప్పటి వరకు ఏ సంస్థకూ నెయ్యి సరఫరా చేయలేదు. జగన్‌తో సావాసం చేసేసరికి బొత్సకు.. నెయ్యికి, చీజ్‌కు తేడా తెలీకుండా పోయింది. హెరిటేజ్‌పై జగన్ చెప్పింది అవాస్తవాలని బొత్సకు తెలుసు. మేం నిజాలు చెప్పినా జగన్‌కు అర్థం కాదు. అందుకే ప్రజల ముందు అన్ని విషయాలూ బయటపెడుతున్నాం అన్నారు. కల్తీపై చర్చకు సిద్ధమని జగన్ ఎందుకు చెప్పలేకపోతున్నాడు. లడ్డూ కల్తీపై మాట్లాడలేకే సంబంధం లేని హెరిటేజ్ అంశాన్ని తెచ్చాడు. కల్తీ లడ్డూ పైనా.. హెరిటేజ్ నిరాధార ఆరోపణలపైనా అసెంబ్లీలో చర్చించటానికి మేం సిద్ధం. వైసీపీ తాలూకు ఛైర్మన్ కౌన్సిల్‌లో ఉండి, చర్చకు అవకాశం ఇవ్వట్లేదని జగన్ అనటం హాస్యాస్పదం. వ్యూవర్‌షిప్ అటెన్షన్ కోసం జగన్ మాట్లాడతారే తప్ప.. ఆయన దగ్గర ఏ ఆధారాలు ఉండవు. చెప్పేది వాస్తవం కాదు' అని అన్నారు.

## కృత్రిమ మేధ ఆవిష్కరణలకు వేదికగా తెలంగాణ

మొదటి పేజీ తరువాయి

అమెరికా టెక్ దిగ్గజాలతో పబ్లిక్ ప్రేవేట్ భాగస్వామ్యాన్ని ఇప్పటికే తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. ముందు చూపుతో కూడిన స్థిరమైన విధానాలు ఏఐ పరిశోధనలకు ఆలంబనగా మారాయని శ్రీధర్ బాబు వివరించారు. ప్రజా సేవలపై రియల్ టైం పర్యవేక్షణతో కృత్రిమ మేధ వినియోగాన్ని పెంచిన విషయాన్ని ఆయన వెల్లడించారు. ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, పట్టణాభివృద్ధి వంటి రంగాలపై దృష్టి సారించిన ఇన్నోవేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణను ంఎ రంగంలో అగ్రగామిగా నిలబెట్టింది.కృత్రిమ మేధ ఆవిష్కరణలకు ప్రపంచంలోనే ఒక ముఖ్య కేంద్రంగా నిలబడేలా తెలంగాణాను తీర్చుదిద్దు తున్నామని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రధర్ బాబు వెల్లడించారు. వేగంగా దూసుకుపోతున్న టెక్నాలజి ప్రపంచంతో పోటీ పడాలన్నదే తమ సంకల్పం అని ఆయన అన్నారు. ఏఐ యూనివర్సిటీ, ఏఐ హబ్ ల ఏర్పాటు, ప్రతిభావంతులతో కూడిన స్కిల్ ఫోర్స్ ను అందుబాటులోకి తెచ్చేందుకు త్వరలో ప్రవేశ పెట్టనున్న రాష్ట్ర బడ్జెట్ లో అత్యంత ప్రాధాన్యతనిస్తాం అని వెల్లడించారు.

## మన ఆలోచనలకు అందనంతగా ఎఐ

మొదటి పేజీ తరువాయి

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు' లో గురువారం ప్రధాని ప్రసంగించారు. మానవ అభివృద్ధిలో ఏఐ కీలక భూమిక పోషిస్తోందని ప్రధాని తెలిపారు. మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఆరోవంతు జనాభా భారత్‌లోనే ఉందని, కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటోందని చెప్పారు. కృత్రిమ మేధను ఉపయోగించుకోవడంలో దేశ యువత ఆసక్తి కనబరుస్తోందని తెలిపారు. భారత్‌లో ఏఐ పురోభివృద్ధి ఒక చరిత్రగా నిలుస్తుందన్నారు. కృత్రిమ మేధకు పరివర్తన శక్తి ఉందని ప్రధాని చెప్పారు. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుందని, అదే సద్వినియోగం చేసుకుంటే పరిష్కారాలు చూపుతుందని అన్నారు. మనుషులు, సాంకేతికత కలిసి అభివృద్ధి పయనం సాగించే శకంలో మనం ఉన్నామని తెలిపారు. భవిష్యత్తులో ఏఐ ఏం చేయగలదో కాదు.. ప్రస్తుతం కృత్రిమ మేధను ఉపయోగించి మనం ఏం చేయగలమనేదే అసలు ప్రశ్న అని అన్నారు. ప్రజా సంక్షేమం, శ్రేయస్సే ఏఐకి మన బెంచ్‌మార్క్‌లు అని, మానవ కేంద్రీకృత ఏఐ నిర్మాణం మన లక్ష్యం అవ్వాలని ప్రధాని అన్నారు. కృత్రిమ మేధ మనలను శాసించకూడదని, మనమే ఏఐని శాసించాలని మోదీ చెప్పారు. కృత్రిమ మేధ వినియోగంలో 'మానవ్ విజన్' ఉండాలని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ విజన్ అర్థం, ఫ్రేమ్‌వర్క్ అని ఆయన వివరించారు.

## వైకాపా సభ్యులు క్షమాపణ కోరి లెంపలేసుకోవాలి: అచ్చెన్నాయుడు

మొదటి పేజీ తరువాయి

అమరావతి: శాసన మండలిలో వైకాపా సభ్యులు క్షమాపణలు చెప్పాకే కల్తీ లడ్డూ వ్యవహారంపై తాము చర్చిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఆ పార్టీ ఎమ్మెల్సీలు క్షమాపణలు కోరి లెంపలేసుకుంటేనే వారికి తిరుమల పేరెత్తే అర్హత ఉంటుందన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్ ఇష్టాగోష్టిగా మాట్లాడారు.

లడ్డూలో కల్తీ జరిగిందని వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి అంగీకరించారని..వారిద్దరితో పాటు సిట్, వివిధ ల్యాబ్స్ కూడా కల్తీని ధ్రువీకరించాయని అచ్చెన్నాయుడు అన్నారు. గత 3 రోజులుగా మండలిలో వైకాపా వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమని మండిపడ్డారు. లడ్డూలో కల్తీ జరగలేదని ఆ పార్టీ ఎమ్మెల్సీలు సభలో అనడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు అబద్ధాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. ఇందాపూర్ డెయిరీ నుంచి హెరిటేజ్ చీజ్ కొనుగోలు చేస్తే.. దానితో తిరుమల లడ్డూకు సంబంధం ఏంటని అచ్చెన్నాయుడు నిలదీశారు. చీజ్ ప్యాకెట్, నెయ్యి ప్యాకెట్‌కూ తేడా తెలియని స్థితిలో వైకాపా ఉందని ఉందని ఎద్దేవా చేశారు. కల్తీ బురదలో కూరుకుపోయి ఎలా బయటకు రావాలో తెలియని దుస్థితిలో ఆ పార్టీ ఉందన్నారు.

సీఎం చంద్రబాబు వేంకటేశ్వర స్వామి భక్తుడనే విషయం అందరికీ తెలుసని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. అలిపిరి ఘటనలో ఆయన ప్రాణాలు నిలబెట్టింది వేంకటేశ్వర స్వామేననే నమ్మకం చంద్రబాబుదని చెప్పారు. అలాంటి స్వామికి అపకీర్తి తెచ్చే పనిని ఆయన ఎప్పుడూ చేయరన్నారు. జగన్ మానస పుత్రిక అమూల్ కూడా ఇందాపూర్ నుంచి కొన్ని కొనుగోళ్లు చేసిందన్నారు. హెరిటేజ్‌తో ఇందాపూర్ డైరెక్టర్లకు ఎక్కడైనా సంబంధం ఉందా అని మంత్రి కొల్లు రవీంద్ర ప్రశ్నించారు. అలాంటి ఆధారం ఒక్కటైనా వైకాపా చూపించగలదా అని సవాల్ విసిరారు.

## హెరిటేజ్ చీజ్ ప్యాకెట్ చూపించి వైకాపా పరువు పోగొట్టుకుంది: బీఆర్ నాయుడు

మొదటి పేజీ తరువాయి

తిరుమల: కల్తీ నెయ్యి కేసులో పీకల్లోతు కూరుకుపోయిన వైకాపా నేతలు.. హెరిటేజ్‌పై ఆరోపణలు చేయడం దుర్మార్గమని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సంస్థ ఎప్పుడూ తితిదేకు నెయ్యి సరఫరా చేయలేదని.. ఇది నిప్పులాంటి నిజమని చెప్పారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు."ప్రత్యక్షంగా, పరోక్షంగా నెయ్యి సరఫరాలో హెరిటేజ్ పాత్ర లేదు. అబద్ధాన్ని పదే పదే చెబితే నిజమవుతుందనుకోవడం మీ భ్రమ. మండలిలో ప్రతిపక్ష నేతగా బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న బొత్స సత్యనారాయణ అన్ని విషయాలు తెలుసుకుని మాట్లాడాలి. హెరిటేజ్ చీజ్ ప్యాకెట్ చూపించి నెయ్యి అని చెప్పి పరువు పోగొట్టుకున్నారు. జగన్ చెప్పినట్లు ఆడకుండా మాట్లాడే ముందు విజ్ఞతతో వ్యవహరించండి. నెయ్యి ధరలపైనా వైకాపా నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. ఓపెన్ టెండర్లలో పారదర్శకంగా వీటిని నిర్ణయించాం. మా పాలకవర్గం రాగానే మొదటగా మేం స్వామి వారి అన్న ప్రసాదాల నాణ్యతలో రాజీపడకూడదని నిర్ణయించుకున్నాం. తక్కువ ధరలకు సరకులు కొని స్వామి వారికి నాణ్యత లేని నైవేద్యాలు, భక్తులకు అన్న ప్రసాదాలు అందించడమేంటి?ఈ విషయంలో మేం రాజీపడే ప్రసక్తే లేదు. నెయ్యి ఒక్కటే కాదు అన్ని రకాల పదార్థాల్లోనూ నాణ్యతా ప్రమాణాలు పెంచాం. స్వామివారికి సమర్పించే వాటిలో డబ్బు ఎంత ఖర్చు అవుతుందని లెక్కలు వేసుకోం. ఇదంతా ఆయన సొమ్మే. దేవదేవుని సొమ్ముని నైవేద్యాలకు, అన్న ప్రసాదాలకు వాడే అంశంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడేది లేదు" అని బీఆర్ నాయుడు పేర్కొన్నారు.

## నెవిటేర్ ఎఫెక్ట్.. విమాన సర్వీసులకు అంతరాయం



మొదటి పేజీ తరువాయి

నెవిటేర్ వ్యవస్థలో 45 నిమిషాల పాటు సాంకేతిక లోపం తలెత్తడంతో ఈ పరిస్థితి నెలకొంది. దిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో గురువారం ఉదయం 6.45 గంటల సమయంలో ఈ సాంకేతిక సమస్య తలెత్తింది. బుకింగ్, చెక్‌ఇన్ కోసం ఎయిర్‌లైన్ సంస్థలు ఉపయోగించే నెవిటేర్ వ్యవస్థలో ఈ సమస్యను గుర్తించారు. గంటలోపే దానిని పరిష్కరించారు. అయితే ఈ సమయంలో సిబ్బంది బుకింగ్, చెక్‌ఇన్‌లను మాన్యువల్‌గా నిర్వహించాల్సి వచ్చింది. దాంతో రద్దీ భారీగా పెరిగింది. ముంబయిలోనూ ఇదే పరిస్థితి కనిపించింది. దాంతో ఇండిగో, ఆకాశ ఎయిర్, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసులపై ప్రభావం పడింది.

రిజర్వేషన్లు, చెక్‌ఇన్, బోర్డింగ్ కోసం కీలకమైన ఎయిర్‌లైన్ టెక్నాలజీని నెవిటేర్ అందిస్తోంది. అది విఫలమైతే.. ప్యాసింజర్ వివరాలను ప్రాసెస్ చేయడంలో అంతరాయం ఏర్పడుతుంది. ఇది రద్దీకి దారితీస్తుంది. కాగా.. గత నవంబర్‌లో దిల్లీలోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్‌లో సాంకేతిక సమస్య కారణంగా 800కు పైగా విమానాలు ఆలస్యమైన సంగతి తెలిసిందే. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే దిల్లీ విమానాశ్రయం రోజుకు 1500 విమాన సర్వీసుల్ని నిర్వహిస్తోంది. ముంబయి విమానాశ్రయం నిర్వహించే సర్వీసుల సంఖ్య 1000.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శుక్రవారం ఫిబ్రవరి 20, 2026

## జైలు జీవితాన్ని ఎంజాయ్ చేశా: అంబటి



**భారతీయ వెలుగు ప్రతినిధి గుంటూర్:** రాజమహేంద్రవరం జైలు నుండి విడుదలైన మాజీ మంత్రి అంబటి రాంబాబు కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని రోజులు జైలులో ఉంచినా వెనకడుగు వేయబోనని స్పష్టం చేశారు. జగన్ నాయకత్వంలో ప్రస్తుత ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్య బద్ధంగా కూల్చే వరకు తన పోరాటం ఆపనని ధీమా వ్యక్తం చేశారు. 18 రోజుల జైలు జీవితం కఠినంగా ఉన్నా దాన్ని ఎంజాయ్ చేశానని, తనను అన్యాయంగా బంధించారని ఆరోపించారు.

## మహా రాష్ట్ర సర్కార్ సంచలన నిర్ణయం..

**– ముస్లిం కోటా రద్దు**



**భారతీయ వెలుగు ప్రతినిధి మహారాష్ట్ర**
మహారాష్ట్రలో ముస్లింలకు గతంలో ప్రకటించిన 5% రిజర్వేషన్లను బీజేపీ సారథ్యంలోని మహాయుతి ప్రభుత్వం అధికారికంగా రద్దు చేసింది. 2014లో కాంగ్రెస్, ఎన్సీపీ ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా విద్య, ఉద్యోగాల్లో ఈ కోటా కల్పిస్తూ ఎస్బీసీ-ఏ కేటగిరీని తెచ్చింది. అయితే ఆ ఆర్డినెన్స్ చట్టరూపం దాల్చకపోవడంతో ఈ రిజర్వేషన్లు ఎప్పుడూ అమలు కాలేదు. అయినప్పటికీ ఈ కోటాను రద్దు చేస్తూ ఫడ్నవీస్ సర్కారు సంచలన నిర్ణయం తీసుకుంది.

## "కూటమి ప్రభుత్వం కుప్పకూలుతుంది"



**భారతీయ వెలుగు ప్రతినిధి గుంటూరు:** కూటమి సర్కార్ పై అంబటి రాంబాబు కుమార్తె మౌనిక సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలో కూటమి ప్రభుత్వం కుప్పకూలిపోతుందటూ కామెంట్స్ చేశారు. తన తండ్రి అంబటి రాంబాబు రాజమండ్రి జైలు నుంచి విడుదలైన నేపథ్యంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఒక ప్రతికూల పరిస్థితి నుంచి ఎదిగిన నాయకుడు వైఎస్ జగన్ అంటూ ఆమె వ్యాఖ్యానించారు. ఈ రోజు ప్రతి కార్యకర్త, నాయకుడు ఆయనను స్ఫూర్తిగా తీసుకునేలా కూటమి వ్యవహరిస్తోందని అన్నారు.

## గుంతలోకి దూసుకెళ్లిన టమాటా లోడ్ వ్యాను.

**– సంగం: గుంతలోకి దూసుకెళ్లిన టమాటా వ్యాన్**

**భారతీయ వెలుగు/ఎస్ పి ఎస్ ఆర్ నెల్లూరు/సంగం/ఫిబ్రవరి 19.**



మైదుకూరు నుంచి నెల్లూరుకు టమాటా లోడ్తో వెళ్తున్న మినీ వ్యాన్ సంగం మండలం దువ్వూరు సమీపంలో జాతీయ రహదారిపై ప్రమాదానికి గురైంది. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో వ్యాన్ ఒక్కసారిగా రహదారి పక్కనే ఉన్న గుంతలోకి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో టమాటాలన్నీ నేలపాలవ్వగా, వ్యాన్ ముందు భాగం నుజ్జునుజ్జయ్యింది. డ్రైవర్ కు స్వల్ప గాయాలు కాగా, స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.

## ముగిసిన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (సత్తి వెంకటరెడ్డి, అనపర్తి):**



అనపర్తి పాత ఊరిలో గల తేతలి రామిరెడ్డి రామాలయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 18 వ వార్షిక దివ్య కళ్యాణం మహోత్సవం సందర్భంగా వారం రోజులపాటు నిర్వహించిన పూజా కార్యక్రమంలో తేతల చైతన్య రెడ్డి సుధ దంపతులు కళ్యాణ కర్తగా వ్యవహరించారు.వాడపల్లి వేణు గోపాల్ చార్యులు ఆధ్వర్యంలో పెద్దింటి భాస్కరా చార్యులు, సాయి తేజా భక్తి శ్రద్ధలతో పూజాకార్యక్రమం నిర్వహించారు.గురువారం శ్రీ పుష్ప యాగం దీపాలంకరణ,ఊంజల్,పవళింపు సేవ నిర్వహించారు.స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించగా అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త మేడపాటి చెల్లా రెడ్డి,తేతలి వెంకటరెడ్డి,కర్రి రామన్నతాత,చిర్ల వీర్రాఘవ రెడ్డి, ద్వారంపూడి సత్తి రెడ్డి, పితాని శేషారావు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వ పనితీరుకు మరో మచ్చుతునక....!!



**భారతీయ వెలుగు ప్రతినిధి న్యూఢిల్లీ**
ప్రస్తుతం ఉత్తరభారతంలో ముఖ్యంగా జమ్మూకాశ్మీర్‌లో విపరీతంగా మంచుకురుస్తోంది..దీనితో జమ్మూ శ్రీనగర్ మధ్య రోడ్డు మంచుతో గడ్డకట్టుకుపోయి రవాణాకు ఆటంకం ఏర్పడుతోంది..నిన్న శ్రీనగర్‌లో జరిగిన సైనిక స్కుల్ ఎంట్రన్స్ పరీక్షలకు, సుమారు 700 మంది విద్యార్థులు హాజరుకావలసి ఉంది..కానీ మంచుతో రహదారి బ్లాక్ కావడంతో, వారు వెళ్ళలేని పరిస్థితి ఏర్పడంతో వారి భవిష్యత్తు అగమ్యగోచరంగా కనిపించింది..తక్షణం విద్యార్థులు మోడీజీకి పరిస్థితి వివరిస్తూ, మెయిల్స్/ట్విట్టర్/ఫేస్‌బుక్ మరియు ఇతర సమాచార/సోషల్ మీడియా మార్గాల ద్వారా తమ పరిస్థితిని వివరించారు..తక్షణం స్పందించిన పీఎంఓ వెంటనే వారి చెంతకు రెండు సి17 విమానాలను పంపింది..
వాటిలో ఆ 700 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, కొందరు తల్లిదండ్రులు శ్రీనగర్ వెళ్ళి ఆ ఎంట్రన్స్ పరీక్షకు హాజరై క్షేమంగా తిరిగివచ్చారు....!!

# నువ్వు జర్నలిస్ట్ ... వా ?




కలం...ఒక్క అక్షరంతో మొదలై...నిజం అనే తూటాను సమాజంలోని...చీడ పురుగులపైకి దూసుకెళ్లి.. అభాగ్యులకు మీకు మేము ఉన్నాము అనే ధైర్యం ఇచ్చేదే జర్నలిజమ్.
అలంటి పవిత్ర వృత్తి ఇప్పుడు పాడైపోతుంది. కాదు కాదు పాడయ్యేలా చేస్తున్నారు. అక్షరం ముక్క రాదు కాని... బెంజ్ కార్లు వేసుకుని...జర్నలిజాన్ని బ్రతికించే వాడిలా బిల్డప్ ఇస్తారు. నేను జర్నలిస్ట్ అనే చెప్పే స్థాయి నుంచి .. నేను పాలనా పార్టీకి చెందిన పేపర్ రిపోర్టర్ ని అని చెప్పుకునే పరిస్థితికి వచ్చింది నేటి వార్తా ప్రపంచం.
నిజమైన వార్త వేయాలి అంటే భయం. రాస్తే ఆ నాయకుడు ఏమంటాడో అని. అదేదో ఆయన వద్దకు వెళ్లి ... ఓ సారూ మీ గురించి పాలనా సమాచారం వచ్చింది అని చెబితే ... చెప్పినందుకు చేతిలో ఎంతో కొంత పెడతాడు. కాని ఆ సమాచారం ఇచ్చిన వాడు ? వార్త వస్తుంది అవినీతి నాయకుడి బండారం బయటపడుతుంది అనుకుంటాడు. కాని అది జరగదు... దానికి కారణం అన్నం పెట్టె జర్నలిజాన్ని దిగజార్చి నువ్వు ... ఆ నాయకుడి వద్ద చేతులు చచడమే.
ఒకప్పుడు పరిమితంగా ... జర్నలిజం లోకి రావాలి అంటే ఆలోచించి అడుగు పెట్టి ,ఎన్ని అవరోధాలు వచ్చినా వార్తను వార్తా గా జనాలలోకి తీసుకువెళ్ళేవారు. ఇప్పుడు చేతిలో ఒక ఫోన్ ఒక మైకు ఉంటె చాలు నేను యూట్యూబ్ ఛానల్ రిపోర్టర్ అని వచ్చేస్తున్నారు. జర్నలిజమ్ పై ఆసక్తి ఉండి వస్తే వెల్కమ్ చెపొచ్చు. కాని వాళ్ళు వచ్చేది .. గులాంగిరి చేయడం కోసం. మంది ఎక్కువ అయితే మజ్జిగ పల్చన అయినట్లు ... ఇప్పుడు నిజమైన జర్నలిజమ్ లోకి వార్త రాసేవాడు ,అదే వార్తను అమ్ముకునేవాడు ఇద్దరు ఒకే చోటికి వచ్చేస్తున్నారు.

## డ్రైవర్ హత్యలో ప్రత్యక్షంగా పాల్గొన్న అనంతబాబు భార్య!

**భారతీయ వెలుగు ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా**
వైసీపీ మాజీ ఎమ్మెల్సీ అనంతబాబు తన మాజీ డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య చేసిన కేసులో సంచలన నిజాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో దర్యాప్తు చేస్తున్న సిట్ అనంతబాబు భార్య పాత్రపై సిట్ కీలక ఆధారాలను కోర్టుకు సమర్పించింది. అనుబంధ చార్జిషీటు దాఖలు చేసింది. సుబ్రహ్మణ్యం హత్య కేసులో కేవలం అనంతబాబు మాత్రమే కాకుండా, ఆయన భార్య కూడా ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు సిట్ అధికారులు చార్జిషీట్‌లో నివేదించారు. ఘటన జరిగిన రోజు రాత్రి అనంతబాబు నివసించే అపార్ట్‌మెంట్ వద్ద ఉన్న సీసీటీవీ ఫుటేజీని విశ్లేషించిన అధికారులు, హత్య జరిగిన సమయంలో, మృతదేహాన్ని తరలించే క్రమంలో ఆమె అక్కడే ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు లభించిన దృశ్యాలను సిట్ బృందం పకడ్బందీ ఆధారాలుగా కోర్టుకు సమర్పించింది.



**రూ. 20 వేల వివాదమే హత్యకు కారణం**

సుబ్రహ్మణ్యం ఎమ్మెల్సీ అనంతబాబుతో పాటు ఆయన భార్య వద్ద డ్రైవర్ గా పని చేసేవారు. ఆయన హత్యకు గురి కావడానికి మూడు నెలల ముందు ఉద్యోగం మానేశారు. అయితే అంతకు ముందు యాభై వేల రూపాయల అప్పు తీసుకున్నారు. ఇంకా ఇరవై వేలు తిరిగి చెల్లించాల్సి ఉంది. అనంతబాబు పుట్టిన రోజున ఆ ఇరవై వేల కోసం.. అతడ్ని ఇంటి నుంచి తీసుకు వచ్చి హింసించారు. కొట్టి చంపేశారు. తర్వాత అనంతబాబు ప్రమాదం జరిగిందని ఇంట్లో వాళ్లకి చెప్పి డోర్ డెలివరీ చేశాడు. తన భార్యను కేసు నుంచి తప్పించడానికి తాను ఒక్కడినే చేశానని నేరం అంగీకరించాడు.

**విచారణను నీరుగార్చే ప్రయత్నంపై సిట్ ఫోకస్**

గత ప్రభుత్వ హయాంలో ఈ కేసును కేవలం అనంతబాబు ఒక్కడే చేసిన హత్యగా చూపి, విచారణను ముగించే ప్రయత్నం జరిగిందని సిట్ భావిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం, ఈ ఘటన వెనుక ఉన్న గన్ మెన్లు, అనంతబాబు కుటుంబ సభ్యుల పాత్రపై లోతుగా ఆరా తీసింది. ముఖ్యంగా మృతదేహాన్ని బాధితుడి ఇంటికి చేర్చే ప్రక్రియలో ఎవరెవరు సహకరించారు అనే దానిపై శాస్త్రీయ ఆధారాలను సేకరించింది.

**పరారీలో అనంతబాబు భార్య లక్ష్మీదుర్గ**

డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో సిట్ విచారణ వేగవంతం కావడం, తన ప్రమేయం కూడా బయటపడటంతో అనంతబాబు భార్య లక్ష్మీదుర్గ ప్రస్తుతం పరారీలో ఉన్నారు. హత్య జరిగిన రాత్రి అపార్ట్‌మెంట్ వద్ద ఆమె ఉన్నట్లు సీసీటీవీ దృశ్యాల ద్వారా స్పష్టమైన ఆధారాలు లభించడంతో, విచారణకు హాజరుకావాలని పోలీసులు ఆమెకు నోటీసులు జారీ చేశారు. అయితే, పోలీసుల నుంచి నోటీసులు అందినప్పటి నుంచి ఆమె ఆచూకీ లభించకపోవడం కేసులో మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. సాక్ష్యాధారాల తారుమారు లేదా నిందితులకు సహకరించిన కోణంలో ఆమె పాత్రపై లోతుగా విచారించాల్సి ఉండటంతో, పోలీసులు ఆమె కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఒకవేళ ఆమె స్వచ్ఛందంగా విచారణకు హాజరుకాకపోతే, చట్టపరమైన తదుపరి చర్యలు తీసుకునేందుకు సిట్ సిద్ధమవుతోంది. కోర్టులో ఆమెకు ఇప్పటి వరకూ ఎలాంటి ఊరట లభించలేదు.

# కొత్త పార్టీకి ముహూర్తం ఖరారు,

- » ఎక్కడి నుంచి పోటీ చేస్తానంటే..: కవిత కీలక ప్రకటన
- » మే నెల మొదటి వారంలో
- » ముహూర్తం చూసుకుని పార్టీని ప్రకటిస్తానని వెల్లడి
- » పార్టీ పేరులో 'తెలంగాణ' ఉంటుందని స్పష్టీకరణ
- » సిద్దిపేట లేదా బోధన్ నుంచి పోటీ చేస్తానని కవిత వెల్లడి



**భారతీయ వెలుగు ప్రతినిధి హైదరాబాద్**
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక ప్రకటన చేశారు. కొత్త పార్టీని ఏర్పాటు చేస్తున్నామని, మే నెల మొదటి వారంలో ముహూర్తం చూసుకుని పార్టీని ప్రకటిస్తామని తెలిపారు. తమ పార్టీ పేరులో 'తెలంగాణ' ఉంటుందని స్పష్టం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాను సిద్దిపేట లేదా బోధన్ నియోజకవర్గాల నుంచి పోటీ చేసే అవకాశం ఉందని అన్నారు. అయితే సిద్దిపేట మొదటి ప్రాధాన్యత అన్నారు.
హైదరాబాద్‌లోని జాగృతి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఆర్టీసీని ప్రభుత్వ సంస్థగా మార్చే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకంతో బస్సుల ఆక్యుపెన్సీ రేషియో పెరిగిందని, దీంతో ఉద్యోగులపై పని ఒత్తిడి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే బస్ బాడీ బిల్డింగ్ యూనిట్‌ను కర్ణాటకలోని దావణగెరెకు తరలించి అన్యాయం చేశారని అన్నారు.
స్వయంగా మహిళలే అసలు ఉచిత బస్సు పథకం ఎందుకు పెట్టారని ప్రశ్నిస్తున్నారని కవిత తెలిపారు. ఉచిత బస్సుల కారణంగా మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగిందని, అందుకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. మహిళలతో పాటు వికలాంగులకు కూడా ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.
బీఆర్ఎస్ హయాంలో కార్మికులు 52 రోజుల పాటు సమ్మె చేస్తే యూనియన్లను రద్దు చేశారని ఆరోపించారు. కానీ కార్మికుల సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదని అన్నారు. అధికారంలోకి వస్తే యూనియన్లను తిరిగి ఏర్పాటు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మాటను ఇప్పటి వరకు నిలబెట్టుకోలేదని విమర్శించారు. ఆర్టీసీ కార్మికులు తమ డిమాండ్ల కోసం ఈ నెల 24న తలపెట్టిన చలో సెక్రటేరియట్‌కు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారు.

## మక్త మహబూబ్ పేట్ డివిజన్ నుండి పోటీ చేస్తా..

**– గుండె దయానంద్ ముదిరాజ్**



**భారతీయ వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:**
రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో నూతనంగా ఏర్పడిన మక్త మహబూబ్ పేట్ డివిజన్ నుండి తాను పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని గుండె దయానంద్ ముదిరాజ్ భారతీయ వెలుగు ప్రతినిధి తో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తనకు చిన్ననాటి నుండి రాజకీయ చైతన్యము, అనేక సేవలు చేయడం అంటే ఎంతో ఇష్టం తాను వ్యవసాయ కుటుంబంలో పుట్టానన్నారు. గ్రామ ప్రజల లకు సేవచేసే భాగ్యం ఇప్పుడు ఏర్పడిందని దయానంద్ తెలిపారు. అప్పటి సినీ హీరోగా, ఎన్టీ రామారావు ముఖ్యమంత్రి గా అయిన తర్వాత రామారావు రాజకీయాన్ని చూసి ఆయన అడుగుజాడల్లో నడవాలని రాజకీయాల్లోకి అరంగేట్రం చేశానన్నారు. అప్పటినుండి రాజకీయాలంటే తనకు ఎంతో ఇష్టం అని వెల్లడించారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీలో ముచ్చ సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక సభ్యునిగా, నాయకునిగా ఉంటూ తెలుగుదేశం పార్టీ విజయం కోసం అహర్నిశలు కృషి చేశానన్నారు.
తెలుగుదేశం పార్టీ, ఎమ్మెల్యేగా పోటీ చేసిన ముచ్చ సత్యనారాయణకు, తెలుగుదేశం పార్టీ తరపున మద్దతు ఇచ్చి గెలుపు కోసం కష్టపడ్డామని ఆయన స్వల్ప మెజార్టీతో ఓడిపోవడం అప్పట్లో కొంచెం బాధ కలిగిందని వెల్లడించారు . అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నాటి ఎమ్మెల్యే అభ్యర్థి , టిఆర్ఎస్ ఎమ్మెల్యేగా పోటీ చేసిన ప్రస్తుత ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ విజయానికి మూడు పర్యాయలుగా తన విజయంలో వెన్నంటు ఉండి గెలిపించేందుకు తన వంతు కృషి చేశానని పేర్కొన్నారు. తరువాత తెలంగాణ ఉద్యమం లో క్రియాశీలకంగా పాల్గొన్నానని పేర్కొన్నారు . టిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తగా, నాయకునిగా మియాపూర్ డివిజన్ అభివృద్ధికి తన వంతు మక్తమాబుపేట గ్రామ అభివృద్ధికి పనిచేశానని వివరించారు. నేడు గ్రేటర్ హైదరాబాదులో 150 నుండి 300 డివిజన్లు పునర్విభజన కావడంతో మక్త మహబూబ్ పేట్ డివిజన్ ఏర్పడింది. కావున తన గ్రామం పేరుతో డివిజన్ ఏర్పడడం వల్ల కార్పొరేటర్ గా పోటీ చేసే అవకాశం వచ్చింది కావున గ్రామ ప్రజల, డివిజన్ ప్రజల సేవ చేసుకునే తనకు అవకాశం వచ్చిందని ఆశాభావం వ్యక్తం చేశారు. డివిజన్ ప్రజలు తమ గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తారని నమ్మకం తనకు ఉందని తెలిపారు.

## కృత్రిమ మేధ ఆవిష్కరణలకు వేదికగా తెలంగాణ

**– ఏఐ యూనివర్సిటీ, ఏఐ హబ్‌ల ఏర్పాటుకు బడ్జెట్ కేటాయింపులు**
**– ఇంపాక్ట్ సమ్మిట్ రౌండ్ టేబుల్ సమావేశంలో శ్రీధర్ బాబు**

కృత్రిమ మేధకు సంబంధించిన నూతన ఆవిష్కరణల వేదికగా నిలుస్తున్న తెలంగాణా రాష్ట్రం అమెరికా పెట్టుబడిదారులకు అనేక అవకాశాలను కల్పిస్తోందని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రతిష్టాత్మక 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్-2026' లో భాగంగా దేశ రాజధానిలో అమెరికా- ఇండియా వాజిజ్య మండలి ప్రతినిధులతో జరిగిన రౌండ్ టేబుల్ సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేసారు.ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యున్నత టెక్నాలిజి ఎకోసిస్టం రాష్ట్రంలో నూతన అవకాశాలను సృష్టించిందని శ్రీధర్ బాబు తెలిపారు. అమెరికా టెక్ దిగ్గజాలతో పబ్లిక్ ప్రేవేల్ భాగస్వామ్యాన్ని ఇప్పటికే తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. ముందు చూపుతో కూడిన స్థిరమైన విధానాలు ఏఐ పరిశోధనలకు ఆలంబనగా మారాయని శ్రీధర్ బాబు వివరించారు. ప్రజా సేవలపై రియల్ టైం పర్యవేక్షణతో కృత్రిమ మేధ వినియోగాన్ని పెంచిన విషయాన్ని ఆయన వెల్లడించారు. ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, పట్టణాభివృద్ధి వంటి రంగాలపై దృష్టి సారించిన ఇన్నోవేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణను ంఎ రంగంలో అగ్రగామిగా నిలబెట్టింది.కృత్రమ మేధ ఆవిష్కరణలకు ప్రపంచంలోనే ఒక ముఖ్య కేంద్రంగా నిలబడేలా తెలంగాణాను తీర్చుదిద్దు తున్నామని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రధర్ బాబు వెల్లడించారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శుక్రవారం ఫిబ్రవరి 20, 2026

# కాపీ కొట్టే మేధస్సు -- భారత్ నిండా గల్గోటియా వర్శిటీలే!

**భారతీయ తెలుగు ప్రతినిధి న్యూఢిల్లీ**

ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ఏఐ సమ్మిట్‌లో గల్గోటియాస్ యూనివర్సిటీ ప్రదర్శించిన చైనా రోబో ఉదంతం అంతర్జాతీయంగా భారత్‌ను చులకన చేసింది. అయితే కేవలం ఒక విద్యాసంస్థకు సంబంధించిన అతి తెలివి మాత్రమే కాదు.. అది దేశ విద్యా వ్యవస్థలో వేళ్లూనుకున్న డొల్లతనానికి నిదర్శనం. ఒక విదేశీ ఉత్పత్తిని తెచ్చి, దానికి తమ బ్రాండింగ్ తగిలించి, వందల కోట్ల పరిశోధనగా ప్రపంచానికి చెప్పుకోవడం ద్వారా ఆ సంస్థ భారత్ గౌరవాన్ని అంతర్జాతీయ స్థాయిలో పణంగా పెట్టింది. ఈ ఘటనను కేవలం ఒక యూనివర్సిటీకే పరిమితం చేసి చూడటం వల్ల అసలు సమస్య పక్కదారి పట్టే ప్రమాదం ఉంది.

### అన్ని యూనివర్శిటీల్లోనూ కాపీ పేస్ట్ వ్యవహారమే!

భారత్‌లో నేడు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన అనేక ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు గల్గోటియా కు సిస్టర్ కన్సర్న్‌లాగే కనిపిస్తాయి. వీటి ప్రధాన లక్ష్యం విద్యార్థుల మేధస్సును పదును పెట్టడం కంటే, వారి నుండి భారీగా ఫీజులు వసూలు చేయడంపైనే ఉంది. అడ్వర్టైజ్‌మెంట్లలో ఆడంబరమైన భవనాలను, ఏసీ రూములను చూపించి ఆకర్షించే ఈ సంస్థలు.. విద్యార్థులలో పరిశోధనల పట్ల




కనీస ఆసక్తిని కలిగించలేకపోతున్నాయి. ఇన్నోవేషన్ అంటే ఏదో ఒక విదేశీ వస్తువును తీసుకొచ్చి కాపీ కొట్టడమో, లేదా ఇంటర్నెట్ నుంచి సమాచారాన్ని దొంగిలించి ప్రాజెక్ట్ రిపోర్టులు తయారు చేయడమో అనే స్థాయికి విద్యార్థులను పరిమితం చేస్తున్నాయి.

### వర్శిటీల్లో సౌకర్యాలు.. పరిశోధనలకు ప్రోత్సాహం ఎక్కడ?

మన దేశంలో వనరులు, ప్రతిభకు కొదవ లేదు. కానీ, ఆ ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే వాతావరణం మన విద్యాసంస్థల్లో లేదు. ఏఐ , క్వాంటం కంప్యూటింగ్ వంటి రంగాల్లో అద్భుతాలు చేయగల సత్తా ఉన్న విద్యార్థులు.. ఇక్కడ సరైన మౌలిక సదుపాయాలు, పరిశోధనా వనరులు లేక విదేశాలకు వలస పోతున్నారు. భారత్ నుంచి వెళ్ళిన వారే ప్రపంచ దిగ్గజ టెక్ కంపెనీలకు సీఈఓలుగా పని చేస్తున్నారు. కానీ, అదే మేధస్సు స్వదేశంలో ఉన్నప్పుడు మాత్రం ఇలాంటి కాపీ వేషాల మధ్య నలిగిపోవాల్సి వస్తోంది.

### సమగ్రంగా మారాల్సింది విద్యా వ్యవస్థే

గల్గోటియాస్ వంటి సంస్థలను కేవలం ట్రోల్ చేయడమో లేదా సోషల్ మీడియాలో విమర్శించడమో చేస్తే వ్యవస్థలో మార్పు రాదు. ప్రభుత్వం కేవలం ఒక యూనివర్సిటీని బ్యాన్ చేస్తే సరిపోదు.. అసలు ఇలాంటి దారుణమైన అబద్ధాలను అంతర్జాతీయ వేదికల వరకు తీసుకెళ్లే ధైర్యం వారికి ఎలా వచ్చిందనేది ఆలోచించాలి. ప్రైవేట్ యూనివర్సిటీలకు అనుమతులు ఇచ్చేటప్పుడు , వాటి ర్యాంకింగ్ నిర్ణయించేటప్పుడు కేవలం అకడమిక్ రికార్డులే కాకుండా, వారు చేస్తున్న అసలైన పరిశోధనలు ఏమిటి? వారు విద్యార్థులకు కల్పిస్తున్న ల్యాబ్ సౌకర్యాలు ఏమిటి? అనే అంశాలపై కఠినమైన ఆడిటింగ్ జరగాలి. విద్యా వ్యవస్థలో మార్పు అనేది మార్కుల వేట నుంచి మౌలిక ఆవిష్కరణల వైపు మళ్లాలి. విద్యార్థులను కేవలం ఉద్యోగులుగా కాకుండా, ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దే బాధ్యతను యూనివర్సిటీలు తీసుకోవాలి. లేనిపక్షంలో, ప్రపంచ వేదికలపై ఇలాంటి కాపీ ఉత్పత్తులతో నవ్వుల పాలు కావడం మనకు పరిపాటిగా మారిపోతుంది.

# హైదరాబాద్.. లో మార్చాల్సింది.. చాలా ఉంది!

**భారతీయ వెలుగు ప్రతినిధి హైదరాబాద్**

భాగ్యనగర పరిశుభ్రతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేయడంతో జిహెచ్ఎంసి యంత్రాంగంలో ఒక్కసారిగా చలనం వచ్చింది ఐఏఎస్ అధికారుల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు అందరూ రోడ్లపైకి వచ్చారు. గత రెండు రోజులుగా ఎక్కడ చూసినా చెత్త తొలగింపు, డ్రైనేజీ క్లీనింగ్ పనుల వద్ద అధికారులు నిలబడి ఫోటోలు దిగుతూ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నారు. అయితే, ఈ హడావుడి కేవలం సీఎం ఆగ్రహానికి భయపడి చేస్తున్న తాత్కాలిక ప్రయత్నమా లేక రాబోయే గ్రేటర్ ఎన్నికల స్టంటా అన్నది నగర వాసులకు అనుమానంగానే ఉంది.

### పేరుకుపోయిన సమస్యలు -- పట్టించుకోని గతం

గత రెండేళ్లుగా హైదరాబాద్‌లో పారిశుధ్యం పడకేసింది. ప్రధాన రహదారుల నుంచి గల్లీల వరకు గుంతలమయమైన రోడ్లు వాహనదారుల పాలిట నరకంగా మారాయి. వీధి దీపాల పరిస్థితి మరీ దారుణం.. సగానికి పైగా లైట్లు వెలగక రాత్రివేళల్లో నగరవాసులు చీకట్లోనే




ప్రయాణించాల్సి వస్తోంది. చిన్న చిన్న పౌర సమస్యలను కూడా పరిష్కరించడంలో యంత్రాంగం వైఫల్యం చెందడం వల్లే నేడు నగరం తన క్లీన్ ఇమేజ్ ను కోల్పోయే పరిస్థితి వచ్చింది. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తుండటంతోనే యంత్రాంగం మేల్కొన్నట్లు కనిపిస్తోంది.

### పర్యాటక ప్రాంతాల నిర్లక్ష్యం

హైదరాబాద్‌కు తలమానికంగా నిలిచే టూరిజం హాట్ స్పాట్లు కూడా అధికారుల నిర్లక్ష్యానికి గురయ్యాయి. చారిత్రక కట్టడాల పరిసరాల్లో చెత్తాచెదారం, అస్తవ్యస్తమైన ఫుట్‌పాత్‌లు పర్యాటకులకు చేదు అనుభవాన్ని మిగులుస్తున్నాయి. ప్రపంచస్థాయి నగరంగా గుర్తింపు పొందిన హైదరాబాద్‌లో పారిశుధ్య నిర్వహణ ఇంత అధ్వాన్నంగా ఉండటం పాలనా లోపాలను ఎత్తిచూపుతోంది. కేవలం ముఖ్యమంత్రి సమీక్ష చేసినప్పుడు మాత్రమే కాకుండా, నిరంతరం పర్యవేక్షణ ఉంటేనే ఈ ప్రాంతాలకు పూర్వవైభవం వస్తుంది.

### శాశ్వత పరిష్కారం వైపు అడుగులేవి?

అధికారులు ఇప్పుడు చేస్తున్న పనులు తాత్కాలికంగా సమస్యలను మరుగున పడేయవచ్చు కానీ, నగరానికి ఒక క్రమబద్ధమైన, శాశ్వతమైన వ్యవస్థ అవసరం. డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, రోడ్ల రీ-కార్పెటింగ్ , చెత్త సేకరణలో అత్యాధునిక సాంకేతికతను వాడటం ద్వారానే హైదరాబాద్‌ను సుందర నగరంగా మార్చగలరు. కేవలం ఫోటోల కోసం కాకుండా, పౌరుల జీవన ప్రమాణాలను పెంచే దిశగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి. అప్పుడే ముఖ్యమంత్రి ఆశించిన క్లీన్ సిటీ కల సాకారమవుతుంది.

# మహిళలకు రూ.2,500, పింఛన్ల పెంపు - ముహూర్తం ఫిక్స్..!!

## - సీఎం రేవంత్ మరో ఎన్నికల హామీ అమలు కు కసరత్తు

**భారతీయ వెలుగు హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణ లో కాంగ్రెస్ ఏర్పాటు అయిన తరువాత వరుసగా పథకాలను అందిస్తున్నారు. ఇప్పుడు, పెండింగ్ లో ఉన్న రెండు పథకాలను అమలుకు సిద్దమవుతున్నారు. మహిళలకు రూ 2, 500, పెన్షన్లు 4 వేలకు పెంపు పైన ప్రకటనకు తుది కసరత్తు చేస్తున్నారు. ఈ మేరకు ఈ నెల 28న అసెంబ్లీలో ప్రవేశ పెట్టే బడ్జెట్ లో ప్రకటన దిశగా చర్చులు సాగుతున్నట్లు సమాచారం.తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 26 నుంచి ప్రారంభం కానున్నాయి. 28న 2026-27 వార్షిక బడ్జెట్ ను ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టనుంది. మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించనున్నారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఈసారి సభను 10 నుంచి 15 రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ రూపకల్పనపై సర్కార్ కసరత్తు ముమ్మరం చేసింది.




ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో శాఖలవారీగా ప్రీ బడ్జెట్ సమావేశాలను పూర్తి చేశారు. అన్ని శాఖల మంత్రులు, అధికారులతో మంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. ఈసారి బడ్జెట్‌లో సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. రైతు సంక్షేమం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి ఆరు గ్యారంటీల అమలుకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉంది.బి

### పెండింగ్ హామీల అమలుకు నిధుల కేటాయింపు

అధికారంలోకి వచ్చి రెండున్నారేళ్లు పూర్తి కానుండటంతో... ప్రభుత్వం పెండింగ్ హామీల అమలు దిశగా కసరత్తు చేస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ 2, 500 .. అదే విధంగా పెన్షన్ రూ 4,000 కు పెంపు పైన ప్రకటన ఉండే అవకాశం కనిపిస్తోంది. అదే విధంగా.. కొత్త సంక్షేమ పథకాలు, నీటిపారుదల, మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించనుంది. ఈసారి అసెంబ్లీ సమావేశాల్లో పెన్షన్ల విషయంలో కీలక నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. ఇక, ఈనెల 23న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనుంది.

ఈ కేబినెట్‌లో బడ్జెట్ సమావేశాలపై అధికారిక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సంక్రాంతి సమయంలోనే ఈ రెండు పథకాల అమలు పైన ప్రకటన ఉంటుందని భావించారు. అయితే, ఆర్థిక పరిస్థితుల కారణంగా ఆలస్యం అయింది. త్వరలో జెడ్పీ ఎన్నికలతో పాటుగా మూడు కార్పోరేషన్లు గా విభజించిన గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో... సంక్షేమంతో పాటుగా పెండింగ్ హామీల అమలు పైన బడ్జెట్ లో ప్రకటన చేసేందుకు కసరత్తు జరుగుతోంది. ఈ నేపథ్యం లో బడ్జెట్ పైన రాజకీయంగానూ ఆసక్తి నెలకొంది.

# పాఠశాలు ఎస్ హెచ్ జి భవనాలు

## - త్వరగా పూర్తిచేయండి
## - జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్,ఫిబ్రవరి:19,**

స్కూల్స్, స్వయం సహాయక సంఘాల భవణాల నిర్మాణ పనులు వేగవంతంగ పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారము వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి అన్ని మండలాల ఏంపిడిఓ లతో సమీక్ష సమావేశము నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో కంపౌండ్ వాల్ నిర్మాణ పనులు , పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధి మహిళల సాధికారతకు తోడ్పడే స్వయం సహాయక సంఘాల భవన నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో




తరగతి గదులు, శౌచాలయాలు, తాగునీటి సదుపాయాలు, కాంపౌండ్ వాల్స్ వంటి మౌలిక వసతుల పనులు త్వరగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. పాఠశాల ప్రాంగణాన్ని సురక్షితంగా ఉంచడం, అనధికార ప్రవేశాలను నిరోధించడం, విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించడం ప్రధాన లక్ష్యంగా ఈ నిర్మాణాలు చేపట్టాలని, అన్ని సౌకర్యాలు కలిపించడం వల్ల పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెరగడంతో పాటు, తల్లిదండ్రుల్లో విశ్వాసం మరింత బలపడుతుందని అన్నారు.

అదేవిధంగా మహిళల ఆర్థిక స్వావలంబన పెంపొందించేందుకు స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక భవనాల నిర్మాణం చేపట్టబడిందని, ఈ భవనాలలో సమావేశాలు,శిక్షణా కార్యక్రమాలు, ఆదాయం ఉపాధి కార్యకలాపాలకు ఉపయోగపడ నున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో మహిళల భాగస్వామ్యం మరింత బలపడుతుందని, నిధులు మంజూరై మొదలు పెట్టని భవన నిర్మాణ పనులను ప్రారంబించా లని అన్నారు. అధికారుల సమన్వయంతో నిర్మాణ పనులు నిర్దిష్ట గడువులో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని, పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించి,పారదర్శకత తో అమలు చేయాలని అన్నారు. పనుల పురోగతి పై మండలం వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, జిల్లా పంచాయతి అధికారి జయసుధ, జిల్లా విద్యా శాఖాదికారి రేణుకా దేవి, పంచాయతి రాజ్ ఇఇ ఉమేష్ కుమార్, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంపిఓ లు తదితరులు పాల్గొన్నారు.

# 21 న అనపర్తి యూనిట్ స్టేట్ పెన్షనర్స్ సమావేశం

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**
స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ అనపర్తి యూనిట్ నెలవారి సమావేశం ఈనెల 21 న మధ్యాహ్నం రెండు గంటలకు అసోసియేషన్ భవనంలో జరుగనున్నట్టు కార్యవర్గం తెలిపింది. ఈ సమావేశంలో సైబర్ క్రైమ్, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు జరుగుతుందని తెలిపారు. సైబర్ క్రైమ్ నిపుణులు షణ్ముఖ సాయి వివరిస్తారని శ్రీ రామారెడ్డి జడ్పీ హైస్కూల్ గెజిటెడ్ హెడ్మాస్టర్ పులగం వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని కనుక అధిక సంఖ్యలో సభ్యుల హాజరు కావాలని పెన్షనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పివిఎన్ సూర్యనారాయణ, అధ్యక్షులు కె సాల్మన్ రాజు, గొలుగూరి రామారెడ్డి,ఎంవి సుబ్రహ్మణ్యం కోరారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సారెడ్డి భూపతి రెడ్డి

**భారతీయ వెలుగు ప్రతినిధి కుత్బుల్లాపూర్**
చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో కొంపల్లి(పోచమ్మ గడ్డ) లో ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి
ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ మొఘలులను ఎదిరించి, పశ్చిమ భారతదేశంలో హిందూ స్వరాజ్యాన్ని స్థాపించిన గొప్ప యోధుడు మరియు మరాఠా సామ్రాజ్య నిర్మాతఅని, శివనేరి కోటలో జన్మించిన ఆయన గెరిల్లా యుద్ధతంత్రం, నావికాదళం, మరియు ధైర్యసాహసాలు నేటికీ ఆదర్శనీయమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ శివకుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు సదానందం, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు కందాడి సుదర్శన్ రెడ్డి, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, భరత్, చత్రపతి శివాజీ యూత్ సభ్యులు యశ్వంత్ కులకర్ణి, శివ, పూర్ణచందర్, బాలాజీ ప్రకాష్ , భారీ సంఖ్యలో మహిళలు అభిమానులు పాల్గొన్నారు.



# సాక్షి మీడియాపై రఘురామ రూ.కోటి దావా!

**భారతీయ వెలుగు ప్రతినిధి విశాఖపట్నం**
ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు సాక్షి మీడియా గ్రూపుపై చట్టపరమైన చర్యలకు సిద్ధమయ్యారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగించేలా, వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ వరుస కథనాలు ప్రచురిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయన సాక్షి యాజమాన్యానికి లీగల్ నోటీసులు పంపారు. ఇందిరా టెలివిజన్ ఎండీ వై.ఎస్. భారతీరెడ్డితో పాటు సంస్థ ఎడిటర్, బ్యూరో చీఫ్, బోర్డు డైరెక్టర్ల పేర్లను ఈ నోటీసుల్లో పేర్కొన్నారు.



తప్పుడు కథనాలతో తనను ప్రజల ముందు దోషిగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారని, తక్షణమే సదరు కథనాలపై బహిరంగ క్షమాపణలు చెప్పాలని రఘురామ డిమాండ్ చేశారు. ఒకవేళ స్పందించని పక్షంలో సివిల్ , క్రిమినల్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ఇటువంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.
ఈ నోటీసుల్లో పరువు నష్టం కింద రూ. కోటి చెల్లించాలని రఘురామకృష్ణరాజు డిమాండ్ చేయడం గమనార్హం. ఒకవేళ ఆ పరిహారం చెల్లిస్తే, ఆ మొత్తాన్ని అమరావతి రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు విరాళంగా అందజేస్తానని ఆయన స్పష్టం చేశారు. సాక్షి మీడియాలో బరి తెగించి చేస్తున్న అసత్యప్రచారాలను ఇక ఉపేక్షించకూడదని చట్టపరంగా పోరాడాలని నిర్ణయించుకున్నారు.

# బీజేపీలో రఘునందన్ ఓటు చిచ్చు



**భారతీయ వెలుగు ప్రతినిధి మెదక్**
మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో అనుసరించిన వ్యూహం ఇప్పుడు బీజేపీలో అగ్గి రాజేసింది. పార్టీ లైన్‌కు విరుద్ధంగా, కనీసం ముందస్తు సమాచారం లేకుండా ఆయన బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు తెలపడం అందరినీ ఆశ్చర్యపరిచింది. పార్టీ అధిష్ఠానం ఒక స్పష్టమైన విధానంతో ఉన్నప్పుడు, ఎంపీ స్థాయి వ్యక్తి ఇలా కారు పార్టీకి ఓటు వేయడం బీజేపీ పెద్దలు ఆగ్రహంతో ఉన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి ఆయన ఒకే వాహనంలో వెళ్లి మరీ మద్దతు తెలిపారు.
మున్సిపల్ ఎన్నికల వేళ పార్టీ పరంగా స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, రఘునందన్ రావు వాటిని పక్కన పెట్టి బీఆర్ఎస్ పక్షాన నిలబడటంపై రాష్ట్ర నాయకత్వం గుర్రుగా ఉంది. పార్టీ కంటే వ్యక్తులు ముఖ్యం కాదు అని నమ్మే బీజేపీలో, ఒక బాధ్యతాయుతమైన ఎంపీ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం క్రమశిక్షణారాహిత్యమేనని ఆయన వ్యతిరేకులు హైకమాండ్ కు ఫిర్యాదు చేశారు. స్థానిక రాజకీయ అవసరాల కోసమే రఘునందన్ రావు బీఆర్ఎస్ ఎమ్మెల్యేతో చేతులు కలిపారని కొందరు అంటుంటే, మరికొందరు మాత్రం దీని వెనుక ఏదో పెద్ద వ్యూహమే ఉందని అనుమానిస్తున్నారు.
లోకల్ అడ్జస్ట్‌మెంట్ పేరుతో ప్రత్యర్థి పార్టీకి మద్దతు ఇవ్వడం వల్ల భవిష్యత్తులో బీజేపీ కేడర్‌కు తప్పుడు సంకేతాలు వెళ్తాయని సీనియర్ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో పార్టీని బలోపేతం చేయాల్సిన ఎంపీయే ఇలా చేయడం చర్చనీయాంశమైంది. రఘునందన్ రావు తీరుపై బీజేపీ జాతీయ నాయకత్వం కూడా సీరియస్‌గా ఉన్నట్లు ఢిల్లీ వర్గాల సమాచారం. వ్యక్తిగత నిర్ణయాలతో పార్టీ ప్రతిష్టకు భంగం కలిగిస్తే సహించేది లేదని సంకేతాలు ఇస్తున్నారు. ఇప్పటికే దీనిపై నివేదిక కోరినట్లు తెలుస్తోంది.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శుక్రవారం ఫిబ్రవరి 20, 2026

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**- నివాళులర్పించిన శేరి సతీష్ రెడ్డి**





**భారతీయ వెలుగు ప్రతినిధి హైదరాబాద్**
చత్రపతి శివాజీ జయంతి సందర్భంగారోడ్డు నంబర్ 01 లో చత్రపతి శివాజీ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి పాల్గొని శివాజీ మహారాజ్ కి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది...

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు కేపీహెచ్ డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్,సంజీవరావు, మేకల మైకల్,దేవ సహాయం రవి, ఫణీంద్ర కుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, పొడుగు అప్పారావు, ఫిష్ మార్కెట్ ఇంచార్జ్ రాజు ముదిరాజ్, చలసాని నలినీ కాంత్, గోపాల్ చౌదరి, గిరి నాయుడు, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, మహిళా నాయకురాలు బి బ్లాక్ అధ్యక్షురాలు సంధ్య, రేష్మ, పొన్నం రజిత గౌడ్, వనజ,వాణి, విజయలక్ష్మి, జయలక్ష్మి,

## మియాపూర్‌లో టీఎక్స్ హాస్పిటల్స్ 5వ బ్రాంచ్ ప్రారంభం

**భారతీయ వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి19:**
టీఎక్స్ హాస్పిటల్స్ మియాపూర్‌లో తన 5వ బ్రాంచ్‌ను గురువారం ఘనంగా ప్రారంభించి మరో ముఖ్యమైన మైలురాయిని సాధించింది. నైతికత, నాణ్యత, ఆధునిక వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ విస్తరణ చేపట్టబడింది. సంప్రదాయ హోమం, పూజలు వేడుకలతో హాస్పటల్ ప్రారంభమైంది. అనంతరం ప్రముఖ నటుడు బాబు మోహన్, ప్రముఖ నటి సంయుక్త మీనన్, నటుడు అఖిల్ ఉద్దేమరి రిబ్బన్ కట్ చేసి దీప ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమానికి వైద్యులు, ఆహ్వానిత అతిథులు, గౌరవనీయులు, హాజరయ్యారు. మియాపూర్‌లో ఏర్పాటు చేసిన ఈ మల్టీ-స్పెషాలిటీ సెంటర్ ఆధునిక వసతులు, అధునాతన నిర్ధారణ పరికరాలు, సిస్టమేటిక్ క్లినికల్ ప్రోటోకాల్స్‌తో రూపుదిద్దుకుంది. ముఖ్య స్పెషాలిటీల్లో ఈ కేంద్రాన్ని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా అభివృద్ధి చేయాలని, భవిష్యత్తులో అడ్వాన్స్‌డ్ రోబోటిక్ శస్త్రచికిత్స సేవలు అందుబాటులోకి తీసుకురావాలని యాజమాన్యం





వెల్లడించింది. ఈ సందర్భంగా చైర్మన్ డా. కీర్తికర్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ డా. దీపక్ రాజు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవీంద్ర రెడ్డి, సీఓఓ డా. శ్రీకాంత్ వొడ్నాల సంస్థ యొక్క నాణ్యత ఆధారిత, పేషెంట్-సెంట్రిక్ వైద్య సేవల పట్ల తమ కట్టుబాటును పునరుద్ఘాటించారు. అలాగే సీనియర్ మేనేజ్‌మెంట్ సభ్యులు పాండురంగా రెడ్డి, శ్రీమతి నవ్య వాణి, డా. రవి కిరణ్, జనార్ధన్ ఈ కొత్త బ్రాంచ్ మియాపూర్, పరిసర ప్రాంత ప్రజలకు ప్రత్యేక వైద్య సేవలను మరింత చేరువ చేస్తుందని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీఎక్స్ హాస్పిటల్స్ కన్సల్టెంట్లు, స్థానిక మీడియా ప్రతినిధులు, డిజిటల్ ఇన్‌ఫ్లుయెన్సర్లు పాల్గొన్నారు.
హైదరాబాద్‌లో ఐదు బ్రాంచ్‌లతో టీఎక్స్ హాస్పిటల్స్ విశ్వసనీయత, నైపుణ్యం, సేవాభావంతో వైద్య రంగంలో ముందంజలో కొనసాగుతోందని సీఓఓ డా. శ్రీకాంత్ వొడ్నాల తెలిపారు.

## రైతుల సౌకర్యార్థం రైతు బజారులో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**





**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, ఫిబ్రవరి:19,**
వికారాబాద్ పట్టణ కేంద్రంలోని రైతు బజారును ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు, విక్రయదారులతో రైతు బజారులోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేసవి, వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని కనీస వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. రైతు బజారులో టాయిలెట్లు, షెడ్ల ఏర్పాటు తోపాటు నీటి సౌకర్యం కల్పించాలని అధికారులకు సూచించారు. వర్షపు నీరు రైతు బజార్ లోకి రాకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ సుధీర్, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్. అర్థ సుధాకర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్, మార్కెటింగ్ అధికారి సారంగపాణి మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ ప్రకారం ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తాం

**- ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్**

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, ఫిబ్రవరి:19,**
తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఇంటర్ పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తామని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల వికారాబాద్ లో నిర్వహించిన చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ల అవగాహనా కార్యక్రమం లో అయన మాట్లాడుతూ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఫిబ్రవరి 25 నుండి, ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఫిబ్రవరి 26 నుండి ఇంటర్ పబ్లిక్ థియరీ ఎగ్జామ్స్ నిర్వహిస్తామని అన్నారు. తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. కాగా



ఇంటర్ మొదటి సంవత్సరంలో జనరల్ విద్యార్థులు 6708మంది, ఒకేషనల్ విద్యార్థులు1686 మంది ఇంటర్ ద్వితీయ జనరల్ విద్యార్థులు 6549, ఒకేషనల్ విద్యార్థులు1457 మంది ఈ పరీక్షలు వ్రాయనున్నారని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం లో జనరల్, ఒకేషనల్ కోర్సులలో మొత్తం 8394 మంది, ద్వితీయ సంవత్సరంలో జనరల్, ఒకేషనల్ కోర్సులలో మొత్తం 8006మంది, హాజరుకానున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 28 థియరీ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇంటర్ థియరీ పరీక్షలను తెలంగాణ ఇంటర్ బోర్డ్ నియమ,నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో తాగు నీటి సౌకర్యంతో పాటు మౌలిక వసతులు కల్పించాలన్నారు. విద్యార్థులకు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలన్నారు. పరీక్షల నిర్వహణలో అందరూ అప్రమత్తం గా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు డి. బుచ్చిరెడ్డి, సత్తయ్య, డిస్ట్రిక్ట్ బల్క్ ఇంచార్జ్ నర్సింహారెడ్డి, సురేశ్వర స్వామి, వెంకటేశ్వర రావు వివిధ కళాశాలల చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్మెంటల్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ మెంబర్స్, సిట్టింగ్ స్క్వాడ్ మెంబెర్స్, కస్టోడియన్స్ పాల్గొన్నారు.

## ట్యాంక్ బండ్ పై శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**- శివసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ డాక్టర్ గణేష్ గౌటే**



**భారతీయ వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 19:**
ట్యాంక్ బండ్ పై శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని శివసేన (యూబీటీ) పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ డాక్టర్ గణేష్ గౌటే డిమాండ్ చేశారు. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని గురువారం చిక్కడపల్లి శివాజీ మార్గ్ నుండి ప్రారంభమైన మహా ర్యాలీ నారాయణగూడ శివసేన పార్టీ కార్యాలయం వరకు జరిగింది. ఈ సందర్భంగా కాషాయ జెండాను నారాయణగూడ లో శివసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ డాక్టర్ గణేష్ గౌటే ఎగరవేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో శివసేన పార్టీ ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. శివసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేశవ గుప్తా రాష్ట్ర అధికార ప్రతినిధి రాపాక మహేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి వికాస్ వికాసింగ్, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు నర్సింలు ఠాగూర్, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు వంశీధర్, నరేష్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, ఏబీవీపీ నాయకులు అనుదీప్, అక్షిత తదితరులు పాల్గొన్నారు.

## హెరిటేజ్ సంస్థ నోటీసులు ఇచ్చినా బుద్ధి మార దు లేదు: బొత్సపై అచ్చెన్న ఫైర్

**- విజిల్స్ వేస్తూ మండలిలో హంగామా చేసిన వైసీపీ సభ్యులు**
**- చీజ్ ప్యాకెట్ చూపిస్తూ నెయ్యి అంటున్నారని బొత్సపై అచ్చెన్న మండిపాటు**
**- సాక్షి, భారతి సిమెంట్స్ ద్వారా జగన్ ప్రజల సొమ్ము దోచుకున్నారని ఆరోపణ**

**భారతీయ వెలుగు ప్రతినిధి అమరావతి**
ఏపీ శాసనమండలి సమావేశాల్లో గందరగోళ పరిస్థితి నెలకొంది. సభలోకి విజిల్స్ తీసుకొచ్చిన వైసీపీ సభ్యులు... చైర్మన్ పోడియం వద్ద విజిల్స్ వేస్తూ హంగామా సృష్టించారు. ఈ క్రమంలో సభ కాసేపు వాయిదా పడంది. అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వైసీపీ సభ్యుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఇందాపూర్ డెయిరీకి, హెరిటేజ్‌కు ఎలాంటి సంబంధం లేదని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. వైసీపీ ఎమ్మెల్సీలు



ఎలాంటి ఆధారాలు లేకుండా ఆందోళన చేస్తున్నారని, హెరిటేజ్ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఇలాంటి అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బొత్స సత్యనారాయణ మీడియా సమావేశంలో చీజ్ ప్యాకెట్ చూపిస్తూ నెయ్యి అని చెబుతున్నారని... సీనియర్ నేత అయిన బొత్సకు నెయ్యికి, చీజ్ కు తేడా తెలియదా? అని ఎద్దేవా చేశారు. అసత్య ప్రచారం చేస్తున్న బొత్సకు హెరిటేజ్ సంస్థ నోటీసులు కూడా ఇచ్చిందని అచ్చెన్నాయుడు తెలిపారు. అయినా ఆయన బుద్ధి మార్చుకోవడం లేదని... ఇది మన దౌర్భాగ్యమని అన్నారు. హెరిటేజ్ కు, ఇందాపూర్ డెయిరీకి మధ్య సంబంధం ఉన్నట్టు ఏ ఆధారాలు ఉన్నా తీసుకురావాలని అన్నారు. ఏపీలోనే కాకుండా ఏ రాష్ట్రంతో కూడా వ్యాపార లావాదేవీలు జరపకూడదనే నిర్ణయాన్ని హెరిటేజ్ తీసుకుందని చెప్పారు. వైసీపీ సభ్యులు ప్రతిరోజూ ఒకే అంశంపై వాయిదా తీర్మానాన్ని ఇస్తూ శాసనమండలి సమయాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు.
ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని సాక్షి, భారతి సిమెంట్స్ ద్వారా ప్రజల సొమ్మును జగన్ దోచుకున్నారని... జగన్ మాదిరి హెరిటేజ్ ఎప్పుడూ చేయదని అన్నారు. ఆధారాలు లేకుండా సమాధానం చెప్పాలంటే ఏం చెప్పాలని ప్రశ్నించారు. సభకు ఆటంకం కలిగిస్తున్న వైసీపీ సభ్యులపై మండలి చైర్మన్ చర్యలు తీసుకోవాలని కోరారు.

## రైస్ మిల్లుకు వెళ్తున్న రేషన్ బియ్యం లారీ పట్టివేత




**- రూ.10.8 లక్షల విలువైన 30 టన్నుల బియ్యం**

**భారతీయ వెలుగు ప్రతినిధి కోనసీమ**
రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న సమాచారం రావడంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ వద్ద ఎస్సై జి నరేష్ పట్టుకున్నారు. 30 టన్నుల బియ్యాన్ని లారీలో తరలిస్తున్నారు. వాటిని పట్టుకుని ఆరా తీయగా రేషన్ బియ్యంగా వెల్లడయింది.విజయవాడ సమీపం నుంచి ఈ బియ్యాన్ని తీసుకొస్తున్నారు.ఈ బియ్యం విలువ సుమారు రూ. 10.8 లక్షలు ఉంటుంది. దీనిపై ఎస్ఐ నరేష్ బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. లారీ డ్రైవర్ ఆకుల శివకృష్ణ మణికంఠ ను అరెస్టు చేశారు.కాకినాడకు చెందిన కె.చంద్రశేఖర్‌కు చెందిన లారీ గా గుర్తించారు. అయితే ఈ బియ్యం కాకినాడ వెళుతున్నట్లు వారు చెబుతున్నారు. కాని కోస్తా జిల్లాలోనే రేషన్ బియ్యం కొనుగోలు కేంద్రంగా ఉన్న ఆలమూరు మండలం మోదుకూరు రైస్ మిల్లులకు ఈ బియ్యం వస్తున్నట్లు సమాచారం.ఈ బియ్యాన్ని మండపేట మండలం వేములపల్లి గొడౌన్ లో దిగుమతి చేసి లారీని ఆలమూరు పోలీసు స్టేషన్ కు తరలిస్తామని మండల సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు.

## వీధి దీపాలు, ఫాగింగ్, నీటి సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోండి భరోసా పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు షేక్ జిలానీ డిమాండ్


**భారతీయ వెలుగు/ హైదరాబాద్/ కూకట్ పల్లి**
పవిత్ర రంజాన్ మాసంలో ప్రజలు రాత్రింబవళ్లు ప్రార్థనలు, ఇబాదత్ కార్యక్రమాలతో మసీదులకు వెళ్తున్న ఈ సమయంలో కూడా స్థానిక సమస్యలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తీవ్ర ఆందోళనకరమని భరోసా పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మరియు ప్రముఖ న్యూస్ ఛానెల్ నిర్వాహకులు షేక్ షాహే జిలానీ తీవ్రంగా ఆక్షేపించారు. +ఎవీజ కూకట్‌పల్లి జోన్ కమిషనర్, కూకట్‌పల్లి--మూసాపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్లు , వాటర్ వర్క్స్, ఎలక్ట్రిసిటీ విభాగాలు వెంటనే అప్రమత్తంగా పనిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి అల్లాపూర్ డివిజన్ పరిధిలోని ప్రస్తుత గాయత్రి నగర్ డివిజన్ మరియు అల్లాపూర్ డివిజన్ ప్రాంతాల్లో వీధి దీపాలు నెలల తరబడి పనిచేయకపోయినా +ఎవీజ ఎలక్ట్రికల్ విభాగం స్పందించకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి



నిదర్శనమని పేర్కొన్నారు. రాత్రి వేళల్లో మసీదులకు వెళ్లే ప్రజలు చీకట్లో నడవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అల్లాపూర్ ప్రాంతంలో దోమల బెడద అత్యంత తీవ్రంగా ఉన్నప్పటికీ ఫాగింగ్ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించకపోవడం ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టడమేనని ఆయన మండిపడ్డారు. రంజాన్ మాసాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతిరోజూ ఫాగింగ్ నిర్వహించకపోతే సంబంధిత అధికారులను బాధ్యులుగా నిలబెడతామని హెచ్చరించారు. వాటర్ వర్క్స్ అధికారులు సమయానికి త్రాగునీరు విడుదల చేయాలనీ చేయకపోతే తీవ్ర ఇబ్బందులకు ప్రజలు ఎదురుకుంటారని తెలిపారు. అదేవిధంగా పర్వత్ నగర్ ప్రాంతంలో విధి కుక్కల బెడద అధికమై ప్రజలు బయటికి రావడానికి కూడా భయపడుతున్న పరిస్థితి నెలకొంది. వెంటనే ప్రత్యేక డ్రైవ్ చేపట్టి సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. పవిత్ర రంజాన్ మాసంలో కూడా ప్రజా సమస్యలపై అధికారులు స్పందించకపోతే, భరోసా పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ ఈ అంశాలను పై అధికారుల దృష్టికి, సంబంధిత శాఖ మంత్రుల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా ప్రజలతో కలిసి చట్టబద్ధమైన పోరాటానికి సిద్ధమవుతుందని జిలానీ స్పష్టం చేశారు.

## దటీజ్ నారా లోకేష్ -- ఉగాదికి మరో డీఎస్సీ !

**భారతీయ వెలుగు ప్రతినిధి విజయవాడ**
ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగుల కలలను సాకారం చేస్తూ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలో కొత్త డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. లోకేష్ దార్శనికతను, నిరుద్యోగుల పట్ల ఆయనకున్న నిబద్ధతను వరుస డీఎస్సీలు నిరూపిస్తున్నాయని నిరుద్యోగులు ప్రశంసిస్తున్నారు.
నిరుద్యోగుల పక్షపాతిగా నారా లోకేష్ మార్క్ ఆంధ్రప్రదేశ్ యువతకు ఇచ్చిన హామీని నెరవేర్చడంలో మంత్రి నారా లోకేష్ తనదైన వేగాన్ని ప్రదర్శిస్తున్నారు. అధికారం చేపట్టిన వెంటనే 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడమే కాకుండా, ఇప్పుడు ఉగాది పర్వదినం సందర్భంగా మరో కొత్త డీఎస్సీ నోటిఫికేషన్‌కు ముహూర్తం ఖరారు చేశారు. ఏటా డీఎస్సీ నిర్వహిస్తామన్న తన మాటను నిలబెట్టుకుంటూ,



నిరుద్యోగుల ఆశలు తీరుస్తున్నారు.
నిరంతర నియామకాలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, విద్యాశాఖలో ఖాళీల భర్తీపై లోకేష్ నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నారు. పదవీ విరమణలు, పదోన్నతుల ద్వారా ఏర్పడిన ఖాళీలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ, విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ఉపాధ్యాయులను బడుల్లోకి పంపాలనే పట్టుదలతో ఆయన ఉన్నారు. ఉగాది నాడు విడుదల కానున్న ఈ నోటిఫికేషన్ ద్వారా వేలాది మంది అభ్యర్థుల టీచర్ కల నెరవేరబోతోంది.
విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు నారా లోకేష్ కేవలం ఉద్యోగాల భర్తీపైనే కాకుండా, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచడంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నుంచి డిజిటల్ లెర్నింగ్ వరకు ఆయన తెస్తున్న మార్పులు రాష్ట్ర విద్యా ముఖచిత్రాన్ని మారుస్తున్నాయి. ఐటీ రంగంలో తనకున్న అనుభవాన్ని విద్యాశాఖకు జోడించి, ఏపీని నాలెడ్జ్ హబ్‌గా మార్చే దిశగా ఆయన అడుగులు వేస్తున్నారు. నిరుద్యోగుల్లో నూతనోత్సాహం గతంలో ఏళ్ల తరబడి డీఎస్సీ కోసం ఎదురుచూసిన అభ్యర్థులకు, ఇప్పుడు ఏటా నోటిఫికేషన్ వస్తుందన్న భరోసా కలగడం లోకేష్ పై యువత నమ్మకానికి నిదర్శనంగా మారింది.

## బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నేత గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల (ప్రైమరీ స్కూల్) దగ్గర పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు, వివేకానంద డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు హాజరై ఆంజనేయ స్వామి గుడిలో పూజలు నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

## మూసాపేట డివిజన్లో ఘనంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు...

**– డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో భోజన వితరణ కార్యక్రమం...**






**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు జన్మదినాన్ని పురస్కరించుకుని, మూసాపేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.
జన్మదినాన్ని పురస్కరించుకుని అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించి స్థానిక ప్రజలకు భోజన వితరణ చేశారు. ఎమ్మెల్యే ప్రజాసేవను కొనియాడుతూ, ఆయన నాయకత్వంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రశంసించారు. నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా సేవ చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆయురారోగ్యాలతో ఉండాలని అంబటి శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబు రావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, జిల్లా గోపాల్, ప్రభాకర్ గౌడ్, రమేష్ యాదవ్, నాపరి చంద్రశేఖర్, రవి సింగ్, విష్ణు ముదిరాజ్, ఉమావతి గౌడ్, మంగమ్మ ,హరిత, సూర్యకళ, శాంత మరియు బస్తీల మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్.వి నాయకులు యశ్వంత్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కృష్ణారావు బర్త్డే వేడుకలు...



**భారతీయ తెలుగు ప్రతినిధి కూకట్పల్లి** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన సందర్భంగా విద్యార్థి నాయకుడు అశ్వంత్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్పల్లి కోఆర్డినేటర్ సతీష్ అరోరా వివేకానంద డివిజన్ మాజీ కార్పొరేటర్ రంగారావు, ఎర్రవెల్లి సతీష్ రావు, అనిల్ రెడ్డి, మాచర్ల భద్రయ్య తదితరులు హాజరై పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆల్విన్ కాలనీలోని రాజరాజేశ్వరి ఓల్డ్ ఏజ్ హోమ్ వద్ద కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించిన అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేశారు.
ఈ సందర్భంగా యశ్వంత్ కుమార్ మాట్లాడుతూ జన హృదయనేత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కృష్ణారావు పేదలంటే ప్రాణం ఇచ్చే నాయకుడనీ పేదలకు ఏ ఆపద వచ్చిన ఆపద్బాంధవుడు లాగా అండగా ఉంటూ కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలని తన సొంత కుటుంబ సభ్యులుగా చూస్తూ ఎవరికీ ఏ కష్టం రాకుండా ఉంటున్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రియతమ నేత మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, సత్తన్న, జగదీష్ గౌడ్, సంతోష్, రాజు, హరీష్, చందు కిరణ్ విక్రమ్ సునీల్ దీపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి...

**– పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ**
**– దీనబంధు కాలనీలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు**



హిందూ ధర్మ పరిరక్షణకు పోరాడిన మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని దీనబంధు కాలనీలో ఉన్న శివాజీ విగ్రహానికి సొసైటీ అధ్యక్షులు మాలోత్ మహేందర్ నాయక్, బస్తీవాసులు, శివాజీ అభిమానులతో కలిసి గురువారం ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, హిందూ సామ్రాట్ గా శివాజీ రాయ్ గఢ్ కోటలో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించి చారిత్రాత్మక యోధుడిగా పేరుగాంచారని కొనియాడారు. భారత జాతి సగర్వంగా చెప్పుకునే ధీరుడు శివాజీ అని, సనాతన ధర్మ పరిరక్షణకు అవిశ్రాంతంగా పోరాడారన్నారు. భవాని మాత చేత వీర ఖడ్గం పొందిన వీరుడు శివాజీ ఆశయ సాధనకు పాటుపడుతూ ఐక్యతను చాటాలన్నారు. నాయకులు దేవ భూషణం, రాజు ముదిరాజ్, గుండ్లకొండ బాలు, రాజా మేష, అజ్జు, సుహాస్ తదితర నాయకులు శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# బల్దియాపై గులాబీ జెండా ఎగరేస్తాం

**– రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో అన్ని స్థానాలు మనవే: మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతరెడ్డి**
**– ఘనంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు**





**భారతీయ వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** కూకట్పల్లి హ్యాట్రిక్ ఎమ్మెల్యే, శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలను చందానగర్లో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అభిమానుల కోలాహలం మధ్య నవతరెడ్డి పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి, ఎమ్మెల్యే కృష్ణారావుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా బొబ్బ నవతరెడ్డి మాట్లాడుతూ.. మాధవరం కృష్ణారావు లాంటి అనుభవజ్ఞుడైన నాయకుడి మార్గదర్శకత్వంలో శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. కృష్ణారావు సమర్థవంతమైన నాయకత్వంలో, కార్యకర్తల కృషితో రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లను కైవసం చేసుకుంటామని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో గులాబీ పార్టీ సత్తా చాటేలా సైనికుల్లా పని చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం అనంతరం వేడుకలకు విచ్చేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కోసం నిర్వాహకులు భారీ ఎత్తున భోజన ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకల్లో నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల ముఖ్య నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళలు, యువజన విభాగం నేతలు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం అభ్యర్థులను గెలిపించాలి

- రాబోవు కార్పొరేషన్ ఎన్నికల్లో 31 డివిజన్ లో సిపిఎం పోటీ
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 19**
సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శుల సమావేశం 31 వ డివిజన్ హరికిషన్ సింగ్ సుర్జిత్ నగర్ లో పార్టీ నాయకులు కారు ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించారు,
ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చుక్కయ్య మాట్లాడుతూ సుర్జిత్ నగర్ తో పాటు న్యూ శాయంపేట ప్రాంతంలోని అనేక సమస్యలపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి సమస్యలు పరిష్కరించాలని అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చిన ఈ ప్రభుత్వాలు కానీ స్థానిక ప్రజాప్రతినిధులు కానీ ఎవరు పట్టించు కోవడంలేదని ఈ ప్రాంతంలోని అనేక కాలనీలు అభివృద్ధికి నోచుకోకుండా పోతున్నాయని అన్నారు,
సిపిఎం పార్టీ రాబోవు మున్సిపల్ ఎన్నికలలో కాజీపేట మండలంలోని మూడు డివిజన్ ల లో పోటీ చేయాలని 31వ డివిజన్, 48 వ డివిజన్ దర్గా, 46వ డివిజన్ మడికొండ ప్రాంతాల్లో పార్టీ అభ్యర్థులను కార్పొరేటర్లుగా పోటీ చేయించాలని ఈ సమావేశంలో నిర్ణయించామని,
ఈ జిల్లా కమిటీ దృష్టికి తీసుకెళ్లి జిల్లా కమిటీ ఆమోదంతో ఎన్నికల్లో పోటీకి సిపిఎం పార్టీ సిద్ధం అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజలు విసుకు చెందారని, సరైన ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు వారి సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజా సమస్యల కోసం పోరాడుతున్న ఎర్రజెండా పార్టీ సిపిఎం ఒక్కటే ప్రత్యామ్నయం తప్ప ఇతర ఏ పార్టీలు సిపిఎం కు సాటి రావని,
సిపిఎం పార్టీ అభ్యర్థులు ప్రజాప్రతినిధులుగా ఎన్నికైతే అన్ని రకాల సమస్యలను పరిష్కరించి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తారని, రాబోవు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో 31,46,48 డివిజన్ల నుండి సిపిఎం పార్టీ అభ్యర్థులను పోటీకి నిలిపి గెలిపించుకోవాల్సిన బాధ్యత పార్టీ మండల కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు అలాగే ప్రతి సభ్యుడి బాధ్యతగా భావించి కార్పొరేటర్స్ గెలిచే విధంగా బూత్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య మండల కమిటీ సభ్యులు సంటి రవి, జంపాల రమేష్, శాఖ కార్యదర్శులు దార్న ప్రభాకర్, ఇనుముల వనమాల, కురుకు రజిత, వంగ సదానందం, పెండ్యాల లక్ష్మణ్, పిండి జజ్జాలు తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ మండల విద్యుత్ సంస్థలో అవినీతి

» 8మంది ఇంజనీర్లను సస్పెండ్ చేస్తే ఉత్తర్వులు
» తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం

దక్షిణ మండల విద్యుత్ సంస్థలో అవినీతి ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో మొత్తం 8 మంది ఇంజనీర్లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విజిలెన్స్ విచారణలో అవినీతి ఆరోపణలు నిజమని తేలడంతో ఈ చర్యలు తీసుకుంది. ఈ ఘటన విద్యుత్ శాఖలో తీవ్ర చర్చకు దారి తీసింది. ప్రజలకు సేవలందించే కీలక విభాగంలో అవినీతి చోటుచేసుకోవడం ఆందోళనకరంగా మారింది. విద్యుత్ శాఖలో అవినీతి జరుగుతోందన్న ఆరోపణలపై కొంతకాలంగా అనేక ఫిర్యాదులు అందాయి. మొత్తం 150కు పైగా ఫిర్యాదులు అందిన నేపథ్యంలో.. విజిలెన్స్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టారు. ఈ విచారణలో భాగంగా అధికారులు పలు ఆధారాలను సేకరించారు. ఫిర్యాదుల్లో పేర్కొన్న అంశాలను పరిశీలించి సంబంధిత ఇంజినీర్ల పాత్రను గుర్తించారు. ఈ విచారణలో అవినీతి జరిగినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయి. విజిలెన్స్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇంజినీర్లు ఫోన్ పే, గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపు మార్గాల ద్వారా లంచాలు తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. సాధారణంగా నగదు రూపంలో జరిగే లంచాల స్థానంలో డిజిటల్ చెల్లింపులను ఉపయోగించడం గమనార్హం. సేవలు అందించేందుకు, ఫైళ్లను త్వరగా పరిష్కరించేందుకు, కొత్త కనెక్షన్లు ఇచ్చేందుకు 8 మంది అధికారులు లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. డిజిటల్ చెల్లింపుల ద్వారా జరిగిన లావాదేవీలను అధికారులు సాంకేతికంగా పరిశీలించి ఆధారాలు సేకరించారు. సస్పెండ్ అయిన వారిలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లు , అసిస్టెంట్ ఇంజినీర్లు, సబ్ ఇంజినీర్లు ఉన్నారు. మొత్తం 8 మంది అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. వారిపై మరింత శాఖాపరమైన విచారణ కూడా చేపట్టే అవకాశం ఉంది. అవినీతి విషయంలో తెలంగాణ సర్కార్ కఠిన వైఖరి అవలంభిస్తోంది. ప్రజలకు సేవలందించే ప్రభుత్వ శాఖల్లో అవినీతి సహించమని ప్రభుత్వం స్పష్టం చేసింది. అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ కేసులో మరికొందరి పాత్ర కూడా ఉండే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో మరిన్ని చర్యలు తీసుకునే అవకాశం ఉంది. విద్యుత్ శాఖలో పారదర్శకత పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచాలు డిమాండ్ చేస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. అవినీతి నిర్మూలనకు ప్రజల సహకారం అవసరమని తెలిపారు.

# జోగిపేట బస్టాండ్లో భారీ చోరీ

» బస్సు ఎక్కుతున్న మహిళ బ్యాగులో బంగారం చోరీ
» ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు

సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్లో పట్టపగలే భారీ చోరీ జరిగింది. ఓ శుభకార్యానికి వెళ్తున్న వృద్ధురాలిని లక్ష్యంగా చేసుకున్న దుండగులు.. ఆమె బ్యాగులోని 16 తులాల బంగారాన్ని అత్యంత చాకచక్యంగా అపహరించారు. అల్లాదుర్గానికి చెందిన చెగురి లక్ష్మి అనే వృద్ధురాలు.. హైదరాబాద్లోని తన మేనకోడలి కుమారుడి వివాహానికి హాజరయ్యేందుకు బయలుదేరింది.
క్రమంలో అల్లాదుర్గం నుంచి జోగిపేట బస్టాండ్కు చేరుకున్న ఆమె.. అక్కడ దిగి, తన బంధువుతో కలిసి హైదరాబాద్ వెళ్లే మరో బస్సు ఎక్కేందుకు సిద్ధమైంది. అయితే బస్సు ఎక్కుతున్న సమయంలో ప్రయాణికుల రద్దీని అదునుగా చేసుకున్న గుర్తు తెలియని దుండగుడు.. ఆమె వద్ద ఉన్న బ్యాగు నుంచి 16 తులాల బంగారు ఆభరణాలను దొంగిలించి పరారయ్యాడు. ఈ భారీ చోరీ ఘటన స్థానికంగా కలకలం రేపింది. చోరీకి పాల్పడిన వ్యక్తిని గుర్తించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. బంగారం పోయిందని గుర్తించిన బాధితురాలు.. కన్నీరుమున్నీరుగా విలపిస్తూ జోగిపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బస్టాండ్ ఆవరణ, పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తున్నారు. అనుమానిత వ్యక్తుల కదలికల ఆధారంగా నిందితుడిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. బస్టాండ్లు, రద్దీ ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ముఖ్యంగా విలువైన వస్తువులు తీసుకెళ్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. నిందితుడిని త్వరగా గుర్తించి బంగారాన్ని స్వాధీనం చేసుకుంటామని పోలీసులు తెలిపారు.

## రోడ్డు సేఫ్టీ పై వాహనదారులకు పోలీసులు అవగాహన

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి, అనపర్తి):**



రోడ్డు ప్రమాదాలు నివారించడానికి,ప్రజల్లో భద్రత అవగాహన పెంచే లక్ష్యంతో పోలీసులు రోడ్డు సేఫ్టీ పై వాహనదారులకు అవగాహన కల్పించారు. గురువారం ఎస్పీ డి నరసింహ కిషోర్, డి.ఎస్పీ బి విద్య, సి ఐ సుమంత్ సూచన మేరకు అనపర్తి ఎస్సై ఎల్ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో హెల్మెట్, సీట్ బెల్ట్, మద్యం సేవించి డ్రైవింగ్, వేగ పరిమితి, డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ వాడకం తదితర అంశాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఇతర పత్రాలు తప్పనిసరిగా ఉండాలని వాహనదారులకు సూచించారు.

## బస్సు డ్రైవర్లకు వేతనాలు ఇవ్వని రావూస్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి...

**–అక్రమంగా తొలగించడం అన్యాయం...**
**– సిఐటియు ఆధ్వర్యంలో ఏ.ఎల్.ఓ కి వినతి...**



**జహీరాబాద్ భారతీయ వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 19**
జహీరాబాద్ రావూస్ స్కూల్లో బస్ డ్రైవర్స్ కు వేతనాలు ఇవ్వకుండా వేధిస్తున్న, అక్రమంగా తొలగించిన యాజమాన్యం పై తక్షణమే చర్యలు తీసుకోవాలని వేతనాలు ఇప్పించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఈరోజు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ (ఏ.ఎల్.ఓ) కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ డ్రైవర్స్ ను తొలగించడమే కాకుండా వేతనం అడిగితే రేపు అంటూ కాలయాపన చేయడమే కాదు వేతనాలు అడగడానికి వెళ్లిన కార్మికులను దబాయిస్తూ బెదిరించడం కూడా జరుగుతుందని ఇది సరైన పద్ధతి కాదని తక్షణమే వేతనాలు ఇప్పించాలని వేతనాలు యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని అన్నారు. ^శ్రీశీ కి ప్రతినిధులకు ఫోన్లో సంప్రదించగా రెండు రోజుల్లో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని, రెండు రోజులు వేచి చూడాలని ^శ్రీశీ కి చెప్పడం జరిగిందీ. యాజమాన్యం ప్రతినిధులు చెప్పిన ప్రకారం వేతనాలు వచ్చేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమం లో జxఖ ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ధనరాజ్, సిఐటియు నాయకులు, రవి, డ్రైవర్లు రాము తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 19**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 63వ డివిజన్లోని జూబ్లీ మార్కెట్ వడ్డెర్ బస్తి, ఎస్సీ కాలనీలో గురువారం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులకు 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రతి పేదవాని సొంతింటి కలను సాకారం చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి పేదవానికి సొంత ఇల్లు కట్టియాలన్న దృఢమైన సంకల్పంతో ముఖ్యమంత్రి దగ్గర కొట్లాడి మరి ఇంద్రమ్మ ఇళ్ళను మంజూరు చేసుకొని వచ్చిన మన ప్రియతమ నాయకుడు నాయిని రాజేందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు.. మీ సేవలు ఈ నియోజకవర్గ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేకుండా ఉండాలని కాలనీలలో మరింత అభివృద్ధి వైపు తీసుకువెళ్లాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆరూరి సాంబయ్య పర్వీన్ స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 19**
రేగొండ మండలం, కొడవటంచ గ్రామంలో ఈ నెల 21వ తేదీన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానము పున: ప్రతిష్ఠాపన నేపథ్యంలో గురువారం ఆలయానికి చేరుకున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్థానిక శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ గారితో కలిసి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ... రేగొండ మండలం కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని తెలంగాణలో రెండవ యాదాద్రిగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 12.15 కోట్ల భారీ నిధులతో పునరుద్ధరణ పనులు చేపట్టిందన్నారు. ఇటీవల ఫిబ్రవరి 8న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అభివృద్ధి పనులను, అతిథి గృహాన్ని ప్రారంభించారని తెలిపారు. యాదాద్రి తరహాలో కొడవటంచను తీర్చిదిద్ది, గ్రామీణ పర్యాటక రంగాన్ని, ఆర్థిక ప్రగతిని పెంపొందించడం ప్రభుత్వ లక్ష్యం అని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు, మాజీ వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ - వరద రాజేశ్వరరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సందెల విజయ్ కుమార్, నేతలు



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 19**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేట మండలం 47వ డివిజన్ బాపూజీ నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఎనగందుల మాలతి కుమార్తె పుష్పలత డ సునీల్ ల పెళ్లి లో పాల్గొని, నూతన వధూవరులను 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్, నేతలు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇమ్మడి బాబు ఉమ్మడి నాగరాజు ఇమ్మడి రవి సిరిపాక కుమార్ ఫ్రాన్సిస్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డూ కల్తీపై వైసిపి క్షమాపణలు చెప్పాలి

వైసిపి నేతలు క్షమాపణలు చెప్పిన తరవాతనే చర్చకు ప్రభుత్వం అంగీకరిస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. శాసనమండలిలో తిరుపతి లడ్డూలో కల్తీ జరుగలేదని వైసీపీ నాయకులు చెప్పింది అబద్ధమని మంత్రి ఆరోపించారు. కల్తీ నెయ్యి అంశంపై చర్చ జరపాలంటే ముందు వారు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగిందని మాజీ టీటీడీ చైర్మన్లు వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి స్పష్టంగా చెప్పారని మంత్రి గుర్తు చేశారు. ఈ మేరకు వైసీపీపై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ.. మూడు రోజుల నుంచి సంబంధం లేని విషయాలు తీసుకువచ్చి సభా సమయాన్ని వైసీపీ సభ్యులు వృధా చేస్తున్నారని మండిపడ్డారు. తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగిందని అన్ని నివేదికలు నిర్ధారించాయని, అందుకే కూటమి ప్రభుత్వం పాత టెండర్లను రద్దు చేసి కొత్త టెండర్లను పిలిచిందని మంత్రి వివరించారు. కొత్త టెండర్లలో కిలో నెయ్యి 650 రూపాయలకు ఇచ్చారని చెప్పారు.

# యువత ఉపాధి అవకాశాల పెంపుకై స్కిల్ బిల్డ్

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 19**
ఏఐఎస్ఈసీటీ, జెన్ ఫ్యాక్ట్ కలిసి యువత ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు స్కిల్ బిల్డ్ ప్రోగ్రామ్ అనే సీఎస్ఆర్ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించాయి. ఈ కార్యక్రమం ద్వారా యువతకు పరిశ్రమలకు అనుగుణమైన నైపుణ్యాలను అందించి, వారిని ఉద్యోగాలకు సిద్ధంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రోగ్రామ్ ప్రస్తుతం భారతదేశంలోని జైపూర్, జోధ్‌పూర్, లక్నో, కోల్‌కతా, మదురై, వరంగల్ వంటి ఆరు ప్రాంతాల్లో అమలు చేయబడుతోంది.తెలంగాణ రాష్ట్రంలోని హనుమకొండలోని ఎంవీఆర్ కన్వెన్షన్‌లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి విద్యా, కార్పొరేట్ రంగాల నుండి అభ్యర్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భాగంగా వరంగల్‌లో అభ్యర్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఉపాధి, నైపుణ్య శిక్షణ అందించబడుతుంది.



కార్యక్రమం ప్రారంభంలో ఏఐఎస్ఈసీటీ తరపున భోస్లే రూపానంద స్వాగత ప్రసంగం చేసి, విద్య, ఉపాధి మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడంలో నిర్మాణాత్మక నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. జెన్ ఫ్యాక్ట్ తరపున అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ ఆర్. విఘ్నేష్ పాల్గొని, యువత నైపుణ్యాభివృద్ధికి తమ సంస్థ సీఎస్ఆర్ ద్వారా చేస్తున్న కృషిని వివరించారు.ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ బి. నవీన్ కుమార్, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ జోనల్ హెడ్ (దక్షిణ) శ్రీనాథ్ గట్టు హాజరయ్యారు. వారు వ్యక్తిత్వ వికాసం, ఉపాధి నైపుణ్యాలు, వ్యాపార అవకాశాలు, ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం ముగింపులో భోస్లే రూపానంద కృతజ్ఞతా ప్రసంగం చేశారు. అనంతరం శిక్షణకు చేరిన అభ్యర్థుల కోసం ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించబడింది.జెన్ ఫ్యాక్ట్ మేనేజ్‌మెంట్ ట్రెయినీ శ్వేత వేముల రోల్ మోడల్ టాక్ ద్వారా విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాలు, ప్రాక్టికల్ మార్గదర్శకత్వం అందించారు.ఈ భాగస్వామ్యం పరిశ్రమ--విద్యా సంస్థలు--ఎన్‌జీఓల మధ్య బలమైన అనుబంధాన్ని ఏర్పరచి, గ్రామీణ స్థాయిలో నైపుణ్యంతో కూడిన, ఆత్మవిశ్వాసం గల యువతను తీర్చిదిద్దడంలో ముఖ్యమైన ముందడుగు అని చెప్పవచ్చు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 19**
భారతీయ సామాజిక ముఖచిత్రాన్ని మార్చి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుండ్ర కుమారస్వామి అన్నారు. గురువారం లకిడికపూల్ లోని మీడియా పాయింట్ వద్ద ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ డీజీపీ పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించగా, సూర్యారావు సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐఏఎస్, ఇంటెలెక్చువల్ ఫోరం అధ్యక్షుడు చిరంజీవులు, డాక్టర్ జై పూర్ణచంద్రరావు ఐపీఎస్, మాజీ డిజిపి నేషనల్ కో-ఆర్డినేటర్, పూర్ణచంద్రరావు, జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి, సూర్యారావు తదితరులు శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దుండ్ర కుమారస్వామి



మాట్లాడుతూ.. ఛత్రపతి శివాజీ మహారాజ్ ఒక సామాజిక విప్లవకారుడని పేర్కొన్నారు. మొఘల్ సామ్రాజ్యాన్ని వణికించిన అపార ధైర్యసాహసాల వీరుడని కొనియాడారు. చరిత్ర ఆయనను కేవలం యుద్ధాల కోణంలో మాత్రమే చూస్తే శివాజీ ఒక వీరుడు, కానీ సామాజిక కోణంలో పరిశీలిస్తే ఆయన ఒక యుగపురుషుడు అని తెలిపారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, సమానత్వం, రైతుల శ్రేయస్సు కోసం స్వరాజ్యాన్ని నిర్మించి, నేటి ప్రజాస్వామ్యానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. అలాగే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కూడా శివాజీ మహారాజ్‌ను ఆదర్శ పాలకుడిగా, అణగారిన వర్గాల విముక్తి ప్రదాతగా గౌరవించినట్లు గుర్తుచేశారు. మాజీ ఐఏఎస్ చిరంజీవులు మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడని, బహుజన రాజ్యాధికార సాధనకు ఆయన స్ఫూర్తి అత్యవసరమని అభిప్రాయపడ్డారు. మాజీ డీజీపీ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, మహిళల గౌరవ రక్షణ కోసం శివాజీ మహారాజ్ చేసిన కృషి విశేషమని కొనియాడారు.
సమన్వయకర్త సూర్యారావు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ఆశయాలను యువత లోనికి తీసుకెళ్లడం సమాజం పట్ల మన బాధ్యత అని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం సాధనలో ఆయన స్ఫూర్తి మార్గదర్శకమని పేర్కొన్నారు.
శివాజీ మహారాజ్ పోరాట స్ఫూర్తిని సామాజిక దృష్టికోణంలో ఆచరణలోకి తీసుకువచ్చి, సమానత్వ సమాజ నిర్మాణం దిశగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు..

- ఆరే కుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఇంగిలే రామారావు

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 19**
హిందూ సామ్రాజ్య స్థాపకుడు ప్రతి స్త్రీని తన తల్లిగా భావించి మాతృ మూర్తి పట్ల గల అభిమానాన్ని సమాజానికి తెలియజేసిన మహా పురుషుడు శ్రీ శ్రీ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోగల ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి టెంకాయ కొట్టి పూలమాలవేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆరే సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావు మాట్లాడుతూ.. భరతమాత ముద్దుబిడ్డ 390 పైగా యుద్ధాలు చేసి ప్రతి ఒక్క యుద్ధంలో గెలుపు తప్ప ఓటమి ఎరుగని మహాయోధుడు అని శౌర్యం పరాక్రమం ధర్మ పాలనకు చత్రపతి శివాజీ మహారాజ్ గారు చిహ్నం అన్నారు. జిల్లా అధ్యక్షులు రామారావు వచ్చినటువంటి ప్రముఖులకు శాలువాతో సన్మానం చేసి సాధరంగా ఆహ్వానించారు. రాష్ట్ర నాయకులు అదర్ సండే నాగేశ్వరరావు ఇంగిలే ప్రభాకర్ రావు బాబురావు



మాట్లాడుతూ.. భారత దేశ ఔన్నత్యం ప్రపంచ దేశాలకు దాటిన మహా పురుషుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని పర స్త్రీల పట్ల శివాజీ వ్యవహరించిన తీరును ప్రజలకు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని వారు కోరారు. అనంతరం ర్యాలీగా వచ్చిన పసునూటి శివ ముఖ్య అతిథిగా మున్సిపాలిటీ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) కౌన్సిలర్ కొలకాని రాజకుమారి- రాజు కొలుగూరి సురేష్ కుడితాది తిరుపతి ప్రముఖులు అందరూ చత్రపతి యొక్క యుద్ధ నైపుణ్యాన్ని తన పరాక్రమాన్ని తెలియజేస్తూ వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని తెలిపారు దేశ అభివృద్ధి కొరకు పాటుపడిన చత్రపతి శివాజీని ఆదర్శంగా



తీసుకొని ప్రాంత అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు అందరం కలిసి కట్టుగా ఉండి ప్రాంత అభివృద్ధి చేసుకోవాలని కోరారు. మొట్ట మొదటి సారిగా హిందూ సామ్రాజ్య స్థాపకుని యాత్రలో పాల్గొనడం ఎంతో ఆనందదాయకంగా ఉందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రమేష్, సలీం శ్రీకాంత్, తిరుపతి, వెంకటేష్ వినయ్, రాకేష్, చింటు రంజిత్, విష్ణు ఆరే సంక్షేమ సంఘం నాయకులు చత్రపతి శివాజీ మహారాజ్ అభిమానులు యువత పెద్ద సంఖ్యలో,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ వారసత్వాన్ని యువత అంది పుచ్చుకోవాలి

- భజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణ్ రావు

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 19**
మాతృభూమి పట్ల అచంచలమైన నిబద్ధతతో, రాజీపడని నైతిక విలువలతో భావితరాలకు శివాజీ స్ఫూర్తిదాయకంగా నిలిచారని భజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. ఆర్. లక్ష్మణ్ రావు అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావును భారతీయ మరాఠా మహాసంఘ్ ఘనంగా సత్కరించింది. శివాజీ విగ్రహానికి శ్రీనివాస్ గార్గే, ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు లు పూలమాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శివాజీ వారసత్వాన్ని అందిపుచ్చుకుని దేశ నిర్మాణానికి సహకరించాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ఛత్రపతి శివాజీ మహారాజ్



ధైర్యసాహసాలు, ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో ఐక్యతను నెలకొల్పేందుకు ప్రయత్నించాలని అన్నారు. ఈ ర్యాలీ ద్వారా శివాజీ భావజాలాన్ని రాష్ట్రమంతటా వ్యాప్తిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ వారసత్వం, ధైర్యం మరియు దార్శనిక నాయకత్వానికి నిదర్శనమని అన్నారు. విఠల్ వాడి నుండి పురానాపుల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. పురానాపుల్ నుండి ర్యాలీ ప్రధాన ఊరేగింపులో చేరింది. సభ్యులు, మద్దతుదారులు ర్యాలీ లో ఉత్సాహంగా పాల్గొన్నారు.



కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గార్గే, రాష్ట్ర అధ్యక్షుడు సుదేష్ పాటిల్, ఉపాధ్యక్షుడు శ్రీధర్ లోఖండే, కార్యదర్శి చంద్రశేఖర్ దేశ్‌పాండే, కోశాధికారి శ్రీమతి మనోజ్ మొగల్గిడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు పూనమ్ నోముల్వార్, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సునీతా బిరాదార్, మహిళా మోర్చా కార్యదర్శి అశ్విని పతంగే, హైదరాబాద్ యువజన అధ్యక్షురాలు దత్తాత్రేయ బెన్నే, వివేక్ దాదా పాటిల్, దత్తా పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో టీఎక్స్ హాస్పిటల్స్ 5వ బ్రాంచ్ ప్రారంభం

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 19**
టీఎక్స్ హాస్పిటల్స్ మియాపూర్‌లో తన 5వ బ్రాంచ్‌ను గురువారం ఘనంగా ప్రారంభించి మరో ముఖ్యమైన మైలురాయిని సాధించింది. నైతికత, నాణ్యత, ఆధునిక వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ విస్తరణ చేపట్టబడింది. సంప్రదాయ హోమం, పూజలు వేడుకలతో హాస్పటల్ ప్రారంభమైంది. అనంతరం ప్రముఖ నటుడు బాబు మోహన్, ప్రముఖ నటి సంయుక్త మీనన్, నటుడు అఖిల్ ఉద్దేమరి రిబ్బన్ కట్ చేసి దీప ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమానికి వైద్యులు, ఆహ్వానిత అతిథులు, గౌరవనీయులు, హాజరయ్యారు. మియాపూర్‌లో ఏర్పాటు చేసిన ఈ మల్టీ-స్పెషాలిటీ సెంటర్ ఆధునిక వసతులు, అధునాతన నిర్ధారణ పరికరాలు, సిస్టమేటిక్ క్లినికల్ ప్రోటోకాల్స్‌తో రూపుదిద్దుకుంది. ముఖ్య స్పెషాలిటీల్లో ఈ కేంద్రాన్ని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా అభివృద్ధి చేయాలని, భవిష్యత్తులో అడ్వాన్స్‌డ్ రోబోటిక్ శస్త్రచికిత్స సేవలు అందుబాటులోకి తీసుకురావాలని యాజమాన్యం



వెల్లడించింది. ఈ సందర్భంగా చైర్మన్ డా. కీర్తికర్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ డా. దీపక్ రాజు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవీంద్ర రెడ్డి, సీఓఓ డా. శ్రీకాంత్ వొడ్నాల సంస్థ యొక్క నాణ్యత ఆధారిత, పేషెంట్-సెంట్రిక్ వైద్య సేవల పట్ల తమ కట్టుబాటును పునరుద్ఘాటించారు. అలాగే సీనియర్ మేనేజ్‌మెంట్ సభ్యులు పాండురంగా రెడ్డి, శ్రీమతి నవ్య వాణి, డా. రవి కిరణ్, జనార్ధన్ ఈ కొత్త బ్రాంచ్ మియాపూర్, పరిసర ప్రాంత ప్రజలకు ప్రత్యేక వైద్య



సేవలను మరింత చేరువ చేస్తుందని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీఎక్స్ హాస్పిటల్స్ కన్సల్టెంట్లు, స్థానిక మీడియా ప్రతినిధులు, డిజిటల్ ఇన్‌ఫ్లుయెన్సర్లు పాల్గొన్నారు.హైదరాబాద్‌లో ఐదు బ్రాంచ్‌లతో టీఎక్స్ హాస్పిటల్స్ విశ్వసనీయత, నైపుణ్యం, సేవాభావంతో వైద్య రంగంలో ముందంజలో కొనసాగుతోందని సీఓఓ డా. శ్రీకాంత్ వొడ్నాల తెలిపారు.
4

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/26/A0320
శుక్రవారం ఫిబ్రవరి 20, 2026

## మద్యం సిండికేట్ దారులకు ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ హెచ్చరిక...

- కోట్లు మీకు రోగాలు మాకా..?
- ఖబర్దార్ సిండికేట్ దారులారా...

భారతీయ వెలుగు న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

ఈ సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలెంకోటి మాట్లాడుతూ, భద్రాచలంలో సీ ట్యాక్సీ కట్టాల్సిందే సి అంటే సిండికేట్ సి వ్యక్తి చెప్పిందే సిండికేట్ వేదం . అధికారులు ఆయన కనుసన్నల్లో ఉంటూ, మద్యం పాలసీకి విరుద్ధంగా, అక్రమంగా ఒక చీకటి మద్యం సామ్రాజ్యం నిర్వహిస్తున్న సి దందా. భద్రాచలంలో ఐదవ షెడ్యూల్ ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా నియోజకవర్గంలో పెట్రేకి పోతున్న బెల్టు మద్యం షాపు సిండికేట్ దార్ల దందా మూడు పూలు ఆరుకాయలుగా విరజల్లుతున్నాయి.

భద్రాచలం అంటేనే ఆదివాసి ప్రాంతం దేవాలయములు, టూరిస్ట్ లు గుర్తొస్తాయి. ఇట్లాంటి ప్రాంతంలో కొంతమంది బడే వ్యాపారస్తులు



గిరిజనేతరులు అయిన సి దారులు ఇతరులు మాకు స్థానిక ప్రజా ప్రతినిధి అండదండలు పుష్కలంగా ఉన్నాయని ఆయన మాకు దోస్తు క్లాస్మెంటూ, అని చెప్పుకుంటూ,

గుడి,బడి గ్రామాలు తేడా లేకుండా బహిరంగ ప్రదేశాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి పేద ప్రజల ప్రాణాలకు హాని కలిగిస్తూ, వారి యొక్క కుటుంబాల్ని ఆర్థికంగా చిన్నాభిన్నం చేస్తూ వారి యొక్క ప్రాణాలను బలి తీసుకుంటున్నారని ఘాటుగా విమర్శించారు.

వీటిపై పర్యవేక్షణ చేయాల్సిన ఎక్సైంజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ ప్రోత్సలంతో లంచాల మత్తులో ఉండి కొన్ని సంవత్సరాలుగా కొన్ని పోస్టులు తిష్ట వేసుకొని ఉద్యోగాలు నిర్వహిస్తూ ముడుపులు తీసుకుంటున్నారని ఆరోపించారు. ప్రతి కిరాణా షాపు ఒక బెల్ట్ షాపు నియోజకవర్గంలో మారిందంటే అతిశయోక్తి కాదు అనీ తెలిపారు. వీటి పై వెంటనే సంబంధిత అధికారులు స్పందించాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ డిమాండ్ చేస్తుంది . అదే విధంగా కలిసి వచ్చే అన్ని ఆదివాసి సంఘాలు,బావ స్వరూప్యం ఉన్న వ్యక్తులతో వచ్చే సోమవారం రోజున భద్రాచలం ఐటిడిఏ పిఓ కు, ఆర్ డి ఓ కు, స్థానిక ఎమ్మెల్యే కు, ఎక్సైంజ్ అండ్ ప్రొహిబిషన్ సిఐ కు లేఖ ఇచ్చి తదుపరి కార్యాచరణ మహిళ సంఘాలతో ఆదివాసి సంఘాలతో కలిసి పోరాటాలు బెల్ట్ షాపులపై ఉంటాయని ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలం కోటి తెలిపారు.

## రాయన్న పేటకు రహదారి మోక్షం కల్పించాలి .

- ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేసిన
- ఆదివాసీలు..

భారతీయ వెలుగు న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

అశ్వాపురం మండల పరిధి మణుగూరు రైల్వే స్టేషన్ సమీపంలోని ఆదివాసి గిరిజన గ్రామం రాయన్నపేటకు రహదారి సౌకర్యం కల్పించాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో గురువారం నాడు ఆదివాసీలు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారికి ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర



ఉపాధ్యక్షులు యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ రాయన్నపేట ఆదివాసి గ్రామానికి సంబంధించి మణుగూరు రైల్వే స్టేషన్ నుండి కాలిబాట ఉన్నదని వాహనాల రాకపోకులకు చాలా ఇబ్బంది అవుతోందని వర్షాకాలంలో వీరి కష్టాలు చెప్పనలవి కాదన్నారు నడక కూడా ఇబ్బంది అవుతొందన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారి చొరవతో రహదారి నిర్మాణానికి ఐటీడీఏ భద్రాచలం వారు ముప్పయి లక్షలు నిధులు మంజూరు చేశారని నిధులు మంజూరు చేసి సంవత్సరం పైగా దాటిందని రహదారి నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని మరలా ఎమ్మెల్యే గారు భద్రాచలం ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ గారితో మాట్లాడి రహదారి నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు అదేవిధంగా గ్రామానికి విద్యుత్ సౌకర్యం త్రాగునీటి వసతి కల్పించాలని కూడా రానున్న వేసవి నేపథ్యంలో ఇతర ఆదివాసి గ్రామాలలో త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని ముందస్తు చర్యలు చేపట్టాలని అలాగే రహదారి విద్యుత్ లాంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే గారిని కోరినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు ఏనిక బాలకృష్ణ, రాయన్నపేట గ్రామ పెద్దలు గుండి భీమా, కుంజా రమేష్,కుంజా కుమార్, పవన్, కిషోర్, దేవేందర్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## రింగ్ రోడ్ సెంటర్లో రూ 90 లక్షలతో సిసి రోడ్ నిర్మాణాన్ని శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారే మున్సిపాలిటీ చైర్ పర్సన్ జూపల్లి శశికళ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు

భారతీయ వెలుగు న్యూస్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ పాల్గొని 84 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని రింగ్ రోడ్డులో రూ.66 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు.

### 84 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. మొత్తం 84 మంది అర్హులైన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ



ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ సంయుక్తంగా అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు అమలు చేస్తున్న ఈ పథకాలు వేలాది కుటుంబాలకు ఆశాకిరణంగా మారాయని అన్నారు. ఆడపిల్లల వివాహ సమయంలో ఎదురయ్యే ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ పథకాలను ప్రవేశపెట్టిందని, అర్హులైన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

అశ్వారావుపేట మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ మాట్లాడుతూ మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ మాట్లాడుతూ అశ్వారావుపేటలో సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.

లబ్ధిదారులు ప్రభుత్వానికి, స్థానిక ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ సహాయం తమ కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

రూ.66 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

చెక్కుల పంపిణీ కార్యక్రమం అనంతరం అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని రింగ్ రోడ్డు వద్ద రూ.66 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

- వేడుకలలో సీఐ పులి రమేష్, ఎస్సై అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 19 భారతీయ వెలుగు

ఆరేల ఆరాధ్య దైవంగా భావించే ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఎల్కతుర్తి మండలంలోని చింతలపల్లి, దామెర, ఆరేపల్లి, సూరారం గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. గ్రామాల నుండి ర్యాలీలు, కోలాటాలు, నగర సంకీర్తనలతో ఉత్సాహభరితంగా కార్యక్రమాలు చేపట్టారు.మండల కేంద్రంలోని శివాజీ విగ్రహం వద్ద భవానీమాత జెండాను ఆవిష్కరించి, అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఐ పులి రమేష్, ఎస్సై అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ గెరిల్లా యుద్ధ తంత్రాల్లో ఆరితేరి, చిన్న వయస్సులోనే చత్రపతిగా అవతరించి దేశాన్ని సమర్థంగా పాలించిన మహానుభావుడని కొనియాడారు.పేద ప్రజల



పరిరక్షణకు, స్వరాజ్య స్థాపనకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ ఒక్క ఆరె కులస్తులకే కాకుండా దేశ ప్రజలందరికీ ఆరాధ్య దైవమని తెలిపారు.శివాజీ విగ్రహ స్థాపన కోసం అహర్నిశలు కృషి చేసి అనారోగ్యంతో మరణించిన బుస్సారి వీరన్న, సోలంక రాజేశ్వరరావు సేవలను స్మరించుకుంటూ నిమిషం పాటు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుడితాడి రాజు, రాష్ట్ర కార్యదర్శి మరియు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సుక్కినే సంతాజీ, హింగే శివాజీ, జిల్లా ఉపాధ్యక్షులు హింగే భాస్కర్, సుక్కిన సుధాకర్ రావు, నాయకులు బూర్గుల రామారావు, అంబిరి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు



శ్రీకాంత్ యాదవ్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిట్టల మహేందర్, కడారి రాజు, స్థానిక సర్పంచ్ మునిగడప లావణ్య శేషు, చింతలపల్లి సర్పంచ్ బొంకురి రజిత రవీందర్, నాయకులు ఎనకమూరి బిక్షపతి, అంబిర్ చంద్రరావు, లడే శంకర్రావు, రాజు, ఫిరోజ్, వరికల కృష్ణ, గొర్రె మహేందర్, అల్లకొండ రాజు, యాదగిరి గౌడ్

## కామారం తండాలో మద్యం నిషేధం

భారతీయ వెలుగు న్యూస్, చిన్న శంకరంపేట మండలం, ఫిబ్రవరి 19, మెదక్ జిల్లా:

చిన్న శంకరం పేట మండలం కామారం గిరిజన తండాలో గ్రామ సర్పంచ్ హలవత్ మోహన్ నాయక్ గ్రామసభ గురువారం నిర్వహించారు. గ్రామసభ పాలకవర్గం వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొనగా గ్రామంలో మద్యం నిషేధం



చేపట్టాలని కోరుతూ గ్రామ పెద్దలు వార్డు సభ్యులు మద్య నిషేధంపై తీర్మానం చేశారు. ఈనెల 25 నుంచి గ్రామంలో మద్యం అమ్మ రాదని ఒకవేళ ఎవరైనా అమ్మితే రూ.25 వేల రూపాయలు జరిమాన విధిస్తామని, పట్టించిన వారికి రూ. 500 రూపాయలు నగదు అందిస్తామని తీర్మానంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజయ, గ్రామ కార్యదర్శి స్వర్ణలత గ్రామ ప్రజలు

## మూలవాగులో ఇసుక క్వారీని నిలిపివేయాలి

భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 19 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు

వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామ మూలవాగులో ఇసుక తవ్వకాలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూలవాగులో అనుమతులు ఇచ్చి ఇసుకను విచ్చలవిడిగా తరలించడం వల్ల వాగు పక్కనే ఉన్న తమ వ్యవసాయ భూములు కోతకు గురవుతున్నాయని గ్రామానికి రక్షణగా ఉన్న గట్లు బలహీనపడి గండి పడే ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు అలాగే ఇసుక తవ్వకాల వల్ల సమీపంలోని గృహాలు కూడా దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు గతంలో ఈ సమస్యపై అప్పటి కలెక్టర్ ప్రస్తుత ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పందించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు



అయినప్పటికీ ఇప్పటికీ ఇసుక తవ్వకాలు కొనసాగడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు బొల్లారం గ్రామ పరిధిలో ఇకపై ఎలాంటి ఇసుక తవ్వకాలకు అనుమతులు ఇవ్వకూడదని తమ ఊరి మనుగడను కాపాడాలని గ్రామస్తులు అధికారులను కోరారు.

## పట్టు పురుగుల పెంపకం పై మహిళా రైతులకు అవగాహనా కార్యక్రమం

### జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుజాత ఆధ్వర్యంలో

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 19 భారతీయ వెలుగు

ఎల్కతుర్తి మండల సమాఖ్య కార్యాలయంలో మహిళా రైతులకు పట్టు పురుగుల పెంపకం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో, తక్కువ సమయంలో అధిక లాభాలు సాధించేందుకు రైతులు కొత్త మార్గాలను అనుసరించాలని, ముఖ్యంగా మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగాలని కార్యక్రమంలో సూచించారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుజాత ఆధ్వర్యంలో డిఆర్డిఏ సెరికల్చర్ విభాగం సమన్వయంతో ఈ కార్యక్రమంనిర్వహించబడింది. ఎల్కతుర్తి, బీమదేవరపల్లి, దేవరుప్పుల మండలాలలో ప్రస్తుతం పట్టు పురుగుల పెంపకం చేస్తున్న మహిళా రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డి ఆర్ డి ఓమెన్ శ్రీను మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో పెట్రోల్



బంకులు, సోలార్ యూనిట్లు, బస్సులు వంటి పథకాలను మహిళలకు కేటాయిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా పట్టు పురుగుల పెంపకం ద్వారా కూడా మంచి ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.రాబోయే కాలంలో జిల్లాలో సుమారు 200 ఎకరాలలో పట్టు సాగు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏడిఆర్డిఓ వెంకటేశ్వర్లు, డిపిఎం ఐబి దయాకర్, సెరికల్చర్ అధికారి వెంకన్న, సంజీవరెడ్డి, ఎల్కతుర్తి ఏపీఎం కవిత, సీసీలు హైమ, మమత తదితరులు పాల్గొన్నారు. ఎల్కతుర్తి, బీమదేవరపల్లి మండలాలకు చెందిన సుమారు 50 మంది మహిళా రైతులు హాజరయ్యారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయానికి రేణుక చౌదరి రూ.10 లక్షల విరాళం...

భారతీయ వెలుగు న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయ ప్రహరీ గోడ నిర్మాణం నిమిత్తం రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి రూ.10 లక్షలను విరాళాన్ని అందజేశారు చేశారు. గ్రంథాలయ అభివృద్ధి కోసం సహాయం కోరగా, ఆమె వెంటనే స్పందించి ఈ మొత్తాన్ని అందజేయడం పట్ల గ్రంథాలయ వర్గాలు కృతజ్ఞతలు తెలియజేశాయి.ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ విద్యాభివృద్ధి పట్ల ఉన్న ఆసక్తి, నిరుద్యోగ యువత మరియు విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తన వంతు బాధ్యతగా ఈ సహకారం అందించారని తెలిపారు. ప్రహరీ గోడ నిర్మాణంతో గ్రంథాలయానికి భద్రత పెరిగి,



పాఠకులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు.అనంతరం కార్యదర్శి కే. కరుణ కుమారి హర్షం వ్యక్తం చేస్తూ రేణుకా చౌదరి ఉదారతకు కొత్తగూడెం ప్రజలు, పాఠకులు రుణపడి ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఆఫీస్ ఇంచార్జ్ ఎం. నవీన్ కుమార్, గ్రంథపాలకురాలు జీ. మణి మృదుల,విద్యార్థినీ విద్యార్థులు కూడా ఈ సహాయంపై ఆనందం వ్యక్తం చేశారు.

## పంచామృతాభిషేకాలతో ద్వారకా సాయి మహోత్సవం

మల్కాజిగిరి, 19 ఫిబ్రవరి భారతీయ వెలుగు న్యూస్ :

మల్కాజ్‌గిరి నియోజకవర్గం, గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఇంద్రా నెహ్రూ నగర్‌లో ద్వారకా సాయి విగ్రహ ప్రతిష్ఠకు 13 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.కుమ్మరి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో పంచామృతాభిషేకం, అష్టోత్తరాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది.ఈ కార్యక్రమంలో కుమ్మరి రాజు , బయమ్మ , సాంబరాజు, భాస్కర్ ,బలమణ , తదితరులు, పాల్గొన్నారు.



## ఛత్రపతి శివాజీ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

భారతీయ వెలుగు న్యూస్,చిన్న శంకరంపేట మండలం, ఫిబ్రవరి 19, మెదక్ జిల్లా:

చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా చిన్న శంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ కమిటీ అధ్వర్యంలో చిత్రపటానికి పాలాభిషేకం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నరు



భారతీయ వెలుగు
శుక్రవారం ఫిబ్రవరి 20, 2026

# స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం.

- వృద్ధులకు అహ్లాదకరమైన వాతావరణం కల్పించాలి.
- సమయానికి ఆహార పదార్థాలు అందించాలి.
- ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.
- జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి.



వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించి మెరుగైన సేవలందించటం అభినందనీయమని జిల్లా కలెక్టర్ హరిచంద్ర దాసరి అన్నారు. గురువారం టోలిచౌకి అనురాగ్ కాలనీలో గల అనురాగ్ మానవ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మేధో దివ్యాంగుల శిక్షణా కేంద్రం అలాగే సీనియర్ సిటిజన్ల గృహాన్ని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధులు, దివ్యంగా పిల్లల ఆరోగ్య పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, సమయానికి ఆహార పదార్థాలలో అందించాలని అలాగే మానవసేవే మాధవసేవా అని ప్రతి ఒక్కరు సేవ దృక్పథం కలిగి ఉండాలని అన్నారు . కేంద్రంలో సీనియర్ సిటిజన్లు, మేధో దివ్యాంగులతో పాటు అన్ని విభాగాల సిబ్బందితో ఆత్మీయంగా కలియ తిరిగి వారితో సంభాషించారు. దివ్యాంగ విద్యార్థులు ప్రదర్శించిన నృత్య కార్యక్రమాన్ని అలాగే వృద్ధులు తయారు చేసిన వృత్తిపరమైన ఉత్పత్తులను ఆమె పరిశీలించి అభినందించారు. అలాగే సంస్థలోని సీనియర్ సిటిజన్లు , సిబ్బందితో కలిసిమెలిసి వారి సమస్యలు, అవసరాలను ఈ సందర్భంగా తెలుసుకున్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు , సీనియర్ సిటిజన్లతో కూడా మాట్లాడి, వారి యొక్క రోజువారి కార్యక్రమాలను, సంస్థ ద్వారా పొందుతున్న లబ్ది తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సంస్థలో మొత్తం 72 మంది మేధో వికలాంగులు ఉన్నారని, అందులో 20 మంది నివాస వసతి పొందుతున్నారని, అలాగే 30 మంది సీనియర్ సిటిజన్లు అక్కడ నివసిస్తున్నారని సిబ్బంది వివరించారు.మేధో దివ్యాంగుల కోసం దియా తయారీ, బుక్ బైండింగ్, ఫినాయిల్ తయారీ, కంప్యూటర్ , టైలరింగ్ వంటి వృత్తిపరమైన శిక్షణలను కల్పించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజు యోగా, సంగీత తరగతులు , ప్రత్యేక పాఠశాల వృద్ధాశ్రమం కోసం తగిన సిబ్బంది ఉన్నారని కూడా వివరించారు.తదుపరి వంటగది, భోజనశాల, యోగా హాల్, సంగీత శిక్షణ గది వంటి అన్ని సౌకర్యాలను పరిశీలించి, సంస్థ నిర్వహణ తీరుపై సంతోషం వ్యక్తం చేసి నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు రాజేందర్, తహసిల్దార్ అనిత రెడ్డి, సంస్థ అధ్యక్షులు ఠాగూర్, కార్యదర్శి టి మాధవుడు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ, "స్వరాజ్యం" అనే మహత్తర ఆశయానికి ప్రాణం పోశారు.

- హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు శివాజీ మహారాజ్...
- కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్....



చత్రపతి శివాజీ మహారాజ్, "స్వరాజ్యం" అనే మహత్తర ఆశయానికి ప్రాణం పోశారని , హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు శివాజీ అని కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్ కొనియాడారు. కరీంనగర్ పట్టణం పద్మనగర్ లో శివాజీ యువ సమితి ఆధ్వర్యంలో గురువారం రోజున చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ మేయర్ కోలగని శ్రీనివాస్ , డిప్యూటీ మేయర్ సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.

సామాన్య కుటుంబానికి చెందిన శివాజీ ఒక మహా సామ్రాజ్యానికి చత్రపతిగా ఎదిగిన తీరు భారతదేశ చరిత్రలో నిలిచిపోయిందన్నారు.శివాజీ వ్యక్తిత్వ నిర్మాణానికి పునాది వేసింది ఆయన తల్లి జిజియా భాయి అని, వారి వంశపారంపర్య వీరత్వం కూడా శివాజీలో ఆత్మగౌరవ జ్వాలను రగిల్చిందన్నారు. ఆ క్రమంలోనే యుద్ధ తంత్రాలు, సైనిక వ్యూహరచన , పరిపాలనా దక్షతను శివాజీ పుణికిపుచ్చుకున్నారని తెలిపారు.

దుర్భేద్యమైన కోటల నిర్మాణం, గెరిల్లా యుద్ధ తంత్రాలతో శత్రువుల గుండెల్లో నిద్రపోయిన శివాజీ, "స్వరాజ్యం" అనే మహత్తర ఆశయానికి ప్రాణం పోశారన్నారు. 1674లో జరిగిన రాజ్యాభిషేకంతో మరాఠా సామ్రాజ్యం సుస్థిరమైందన్నారు. భారతదేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదురించి మరాఠా వీరుడుగా పేరుగాంచిన భరతమాత ముద్దుబిడ్డ శివాజీ అని అన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ కేవలం ఒక వ్యక్తి గెలుపు కాదు, భారతీయ ఆత్మగౌరవ విజయానికి ప్రతీకగా నిలిచారన్నారు."శౌర్యం కేవలం ఖడ్గంలో ఉండదు.. అది పాటించే విలువల్లో ఉంటుంది.నాయకత్వం అధికారంతో రాదు.. అది మన ఆత్మగౌరవం నుండి పుడుతుంది."

స్వేచ్ఛ స్వాతంత్రాల పట్ల, స్వరాజ్ పాలన పట్ల శివాజీ చూపిన మార్గం తర్వాతకాలంలోజాతీయస్థాయిలో స్ఫూర్తిని నింపిందన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ చూపిన ధైర్యం, ధర్మం, కరుణను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందు కొనసాగాలన్నారు. ప్రోగ్రామ్ అనంతరం మేయర్ కొలగని శ్రీనివాస్ , మాజీ డిప్యూటీ మేయర్ సునీల్ రావు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ గుంజేటి శివ, శివాజీయువ సమితి అధ్యక్షుడు శ్రీనివాస్, హరికాంత్ ,ఆదిత్య కిరణ్, అన్వేష్ ,మనీ బిజెపి నాయకులు ప్రమోద్ రావు సత్తిరెడ్డి, కొమరన్న ,అనిల్ సదానందం, శివరాం లుక్క విజయ్, రాజు ,వెల్దండి మురళి సుధాకర్ ,వెంకటాద్రి ,సుభాష్, హరి దాస్ కుమార్ ,నరసయ్య మధుసూదన్, పరుశురాం, రాజేశం, ప్రవీణ్, విష్ణు ,మహేష్
నరేష్, ధీరజ్ ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి లో కరీంనగర్ 10వ డివిజన్ కార్పొరేటర్ సొగాని కొమరయ్య చేరిక



బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావు, కేంద్ర మంత్రి బండి సంజయ్ గారి సమక్షంలో బీజేపీలో చేరిన కరీంనగర్ 10వ డివిజన్ కార్పొరేటర్ సొగాని కొమరయ్య ను గురువారం కాషాయ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించిన రామ్ చందర్ రావు రామ్ చందర్ రావు గారిని సన్మానించిన కరీంనగర్ మేయర్, డిప్యూటీ మేయర్లు

బిజెపిలో చేరికల సందర్భంగా తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామ్ చందర్ రావు

తెలంగాణ రాజకీయ చరిత్రలో మొట్ట మొదటిసారిగా సొంతగా కరీంనగర్ లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్న సందర్భంగా కేంద్ర మంత్రి స్థానిక ఎంపీ బండి సంజయ్ గారిని అభినందిస్తున్నా ని బండి సంజయ్ గారితో పాటు మేయర్ పీఠం కైవసం చేసుకునేందుకు కృషి చేసిన సునీల్ రావు గారిని ఎన్నికల ఇన్చార్జి మనోహర్ రెడ్డి గారిని మిగిత సభ్యులకు ప్రతిఒక్కరికి పేరుపేరునా అభినందనలు, శుభాకాంక్షలు.అన్నారు ఈరోజు బీజేపీలో చేరిన ఇండిపెండెంట్ కార్పొరేటర్ విద్యావేత్త కొమురయ్య గారిని పార్టీలోకి సాధారంగా ఆహ్వానిస్తూ వారికి శుభాకాంక్షలు, అభినందనలు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీకి ఆదరణ పెరుగుతుందని మొన్న జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో బీజేపీ సాధించిన విజయం దీనికి సంకేతం రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది మేధావులు బిజెపిలో చేరేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నారు రోజు నాతో మాట్లాడుతున్నారు త్వరలో బిజెపిలో చేరేందుకు సిద్ధమవుతున్నారు .

సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలు చిట్ చాట్ లతో పబ్బం గడుపుతు పరిపాలన గాలికి వదిలేసార ని అన్నారు ఈ రోజు తెలంగాణలో విద్యావ్యవస్థను భ్రష్టపట్టించారు స్వయంగా ముఖ్యమంత్రి విద్యాశాఖను చూస్తున్న ఎలాంటి మార్పు లేదు గత ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్ ల పేరుతో విద్యావ్యవస్థను బ్రష్టు పట్టిస్తే రేవంత్ ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అంటూ డ్రామాలు ఆడుతూ విద్య వ్యవస్థను గాలికి వదిలేసింద ని ఎలక్షన్స్ రాగానే హామీలిచ్చి ప్రజల్ని మోసం చేస్తుంది రేవంత్ ప్రభుత్వం .ఉద్యోగుల సంఘం నేతలు మొన్ననే నాతో మాట్లాడడం జరిగింది రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక గత రెండేళ్లుగా 60 మందికి పైగా చనిపోయారని ఉద్యోగల సంఘం ఆవేదన వ్యక్తశీ చేసిందని చెప్పారు ఫీజు రియంబర్స్మెంట్, రిటర్మెంట్ బెనిఫిట్స్ ఎందుకు ఇవ్వడం లేదో రాష్ట్రప్రభుత్వం సమాధానం చెప్పాలని గత ప్రభుత్వం ఎలాంటి తప్పులు చేసిందో ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తప్పులు చేస్తూ విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్ట పట్టిస్తున్నారు. విద్యా వ్యవస్థను నీరుగార్చడం అంటే తెలంగాణ పిల్లలు విద్యార్థుల భవిష్యత్తును తెలంగాణ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడమే అని కరీంనగర్ తెలంగాణ గుండెకాయ లాంటిది. ఉద్యమాల గడ్డ. అలాంటి ఉద్యమాల గడ్డపై మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడమంటే భవిష్యత్ తెలంగాణ బిజెపిదే అని అర్థం చేసుకోవాలని తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు

## జగన్.. ఉపాధి హామీ పథకంపై నోరు విప్పరెందుకు?: వైఎస్ షర్మిల




వినుకొండ: పేదల జీవితాల్లో ఎన్నో మార్పులు తెచ్చిన ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి ప్రధాని నరేంద్రమోదీ తీరని అన్యాయం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. గురువారం వినుకొండ నియోజకవర్గం, శావల్యాపురం మండలం వేల్పూరు గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఎంతో మంది పేదల కడుపు నింపుతున్న ఉపాధి హామీ పథకాన్ని రూపుమాపుతుంటే జగన్ నోరు విప్పకపోవడం అన్యాయమన్నారు. ఉపాధి హామీ పథకం వచ్చాక గ్రామాల్లో కరవు, కాటకాలు, వలసలు, ఆకలిచావులు తప్పాయని ఆమె అభిప్రాయపడ్డారు. పేదల కడుపు నింపే ఉపాధిపై బీజేపీ కుట్రలు చేస్తుందని ధ్వజమెత్తారు. పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలని చూస్తున్నారని, కొత్త చట్టం తెచ్చి గ్రామాల్లో ఉపాధి లేకుండా చేశారని విమర్శించారు. వీబీజీరామ్ పథకాన్ని తీసుకువచ్చి రాష్ట్రాలపై 40 శాతం భారం మోపారన్నారు.

## లక్షెట్టిపేట పట్టణాన్ని అభివృద్ధి చేస్తాం

దొంత అంజలి నర్సయ్య

బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గం

భారతీయ వెలుగు న్యూస్ లక్షెట్టిపేట:ఫిబ్రవరి 19 :



ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సహకారంతో లక్షెట్టిపేట పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని మున్సిపల్ ఛైర్పర్సన్ దొంత అంజలి నర్సయ్య పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్పర్సన్ తో పాటు పాలకవర్గం బాధ్యతలు స్వీకరించింది. అనంతరం ఎన్నికైన కౌన్సిల్ సభ్యులను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురునానక్ ఫంక్షన్ హాల్లో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. పట్టణంలో పేరుకు పోయిన సమస్యలు పరిష్కరిస్తామన్నారు. మున్సిపల్ పాలకవర్గం గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా, నిష్పక్ష పాతంగా పాలన కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు చెల్ల నాగభూషణం, వైస్ ఛైర్పర్సన్ మోత్కూరి రాజేశ్వరి, వెంకటస్వామి గౌడ్, పూర్ణచందర్ రావు, పింగళి రమేష్, ఆరిఫ్, బిరుదుల సత్యనారాయణ, గోప సుజాత, చిన్న రమేష్, తోట సువర్ణ, రమేష్, శెనిగరపు చిన్నయ్య, బోడ రాజు, పెండెం పద్మ, రాజు, సూరం చంద్రమౌళి, బొప్పు సుమన్, రాందేని వెంకటేష్, నలిమేల రాజు, బియ్యల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## 18 వ వార్డు కౌన్సిలర్ జక్కుల మల్లయ్య గారిని హుజూర్నగర్ బార్ అసోసియేషన్ తరపున ఘనంగా సన్మానించారు

సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి రిపోర్టర్



మున్సిపాలిటీ 18 వ వార్డు నుండి గెలుపొందిన జక్కుల మల్లయ్య కౌన్సిలర్ మల్లమ్మగారిని హుజూర్నగర్ న్యాయవాదులు ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో హుజూర్నగర్ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ చెనగాని యాదగిరి గారు, ఏ జి పి బానోతు సురేష్ నాయక్ గారు, వట్టికూటి అంజయ్య గారు, ఆర్.వి రమణా రెడ్డి గారు, కుక్కడపు నరసింహారావు గారు, చక్రాల వెంకటేశ్వర్లు గారు, షేక్ సైదా హుస్సేన్ గారు,చెన్నగాని మహేష్ గారు, బానోతు శ్రీను నాయక్ గారు, శివ కృష్ణ గారు, జక్కుల నవీన్-హేమలత గారు,జక్కుల నరేందర్ గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల రూరల్ మండలం చర్లపల్లి గ్రామంలో 20 లక్షల నిధులతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా యసంజయ్ కుమార్ గారు.




భారతీయ వెలుగు న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (ఫిబ్రవరి 19)

ఈ కార్యక్రమంలో
సర్పంచ్ మేడిపల్లి వనిత ఆనంద్ రెడ్డి ఉప సర్పంచ్ దుమల సుమన్ ఎంపీడీవో రమాదేవి ఎమ్మార్వో వరందన్ ఎజూశీ రవి బాబు ఖవ రాజమల్లయ్య సీనియర్ నాయకులు నక్కల రవీందర్ రెడ్డి,బాల ముకుందం మండల జిల్లా ఫోరమ్ అధ్యక్షులు కట్ట రాజేందర్ బొలిశెట్టి గంగారెడ్డి మాజీ సర్పంచ్ తిరుపతి,వార్డు సభ్యులు విజయ్ స్వరూప రాజేందర్ రాజీ రెడ్డి విజయ సర్పంచులు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కొలిమికుంటలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి



చొప్పదండి(భారతీయ వెలుగు న్యూస్):

చొప్పదండి మండలంలో కొలిమికుంట గ్రామములో ఛత్రపతి శివాజీ జయంతిని పునస్కరించుకొని కొలిమికుంట గ్రామంలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం చేసి చత్రపతి శివాజీ గారికి గల నివాళులు అర్పించడం జరిగింది ఇందులో మాచర్ల శశి కుమార్ మల్యాల మధు బత్తిని శ్రీను నెల్లి అనిల్ మల్యాల నగేష్ మల్యాల లక్ష్మణ్ మల్యాల రమేష్ చుక్కల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో ప్రజాస్వామ్యం లేకుండా పోయింది

**– బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి**

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 19:** ప్రజాపాలన పేరుతో వచ్చిన ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం లేకుండా పోయిందనీ, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో పోలీస్ యంత్రాంగం, పాలనా యంత్రాంగం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లా పనిచేశారనీ బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి ఆరోపించారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మురళీధర్ రావు తో కలిసి కౌశిక హరి మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులను బెదిరిస్తూ, భయభ్రాంతులకు గురిచేస్తూ వచ్చిందని అన్నారు. ప్రతిపక్షాల అభ్యర్థులను విత్ డ్రా చేయించడం, ప్రతిపక్ష అభ్యర్థుల వెంట ఎవ్వరూ తిరగకుండా




బెదిరించడం వంటివి చేశారని ఆరోపించారు. ఇప్పుడు ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత కూడా అదే తంతును కొనసాగిస్తూ వస్తున్నారని, కాంగ్రెస్ పార్టీకి బలంలేని క్యాతనపల్లి లాంటి మున్సిపాలిటీనీ దక్కించుకునే విధంగా పోలీస్ యంత్రాంగాన్ని, ప్రభుత్వ అధికారులను వాడుకుంటున్నారని ఆరోపించారు. క్యాతనపల్లిలో మున్సిపాలిటీ లో మొత్తం 22 వార్డులకు 7 సీట్లను మాత్రమే గెలిచిన కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పీఠాన్ని అధికార బలంతో దక్కించుకోవాలని చూడడం సిగ్గుచేటన్నారు. దాన్ని అడ్డుకున్న బాల్క సుమన్ పై అక్రమ కేసును బనాయించి అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అక్రమంగా బాల్క సుమన్ పై పెట్టిన కేసును ఉపసంహరించుకుని, క్యాతనపల్లిలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. రామగుండంలో కూడా ఎన్నికల సమయంలో బెదిరింపులతోనే ఎన్నికలు జరిగాయన్నారు. కౌంటింగ్ ముందు రోజు అర్ధరాత్రి కరెంట్ పోవడం జరిగిందని, ఆసమయంలో స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఏమి జరిగిందో అక్కడి సీసీ పుటేజీని బయటపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. రామగుండం కార్పొరేషన్ లో గెలవాల్సిన అభ్యర్థులు ఓడిపోవడం, ఓడిపోవాల్సిన అభ్యర్థులు గెలవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మీడియా సమావేశంలో కార్పొరేటర్ మేకల సమ్మయ్య, నాయకులు జెవి. రాజు, పర్లపల్లి రవి, జక్కుల తిరుపతి, కిరణ్ జీ, చింటూ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన ప్రణీత్, రక్షానంద్

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 19:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలు సుల్తానాబాద్ క్రీడా మైదానంలో ఉత్సాహంగా జరుగుతున్నాయి. ఇటీవల మండల స్థాయి పోటీలలో ఎంపికైన క్రీడాకారులను జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎంపిక పోటీలలో పలువురు క్రీడాకారులు



ఎంపికయ్యారు. దీనిలో భాగంగా గోదావరిఖని శ్రీ కాకతీయ జూనియర్ కాలేజీ (అడ్డగుంటపల్లి) చెందిన ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు సిహెచ్ ప్రణీత్, రక్షానంద్ కబడ్డీ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. కాగా ఈనెల 20 నుంచి 23 వరకు హైదరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడలలో ఈ విద్యార్థులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాలేజ్ చైర్మన్ శ్రీ ఆకుల శ్రీనివాస్, ప్రిన్సిపల్ ఇప్పలపల్లి ఉపేందర్, బొయిని తిరుపతి యాదవ్, రాజు, అధ్యాపకులు క్రీడాకారులను అభినందించారు.

# నిత్య యోగ గురువు నరహరి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్‌కు ఘన సన్మానం....

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట, ఫిబ్రవరి 19:..** జమ్మికుంట పట్టణంలో సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు ఎప్పుడూ ముందుండే నిత్య యోగ సెంటర్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) కు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని అర్థిదారుల సంఘ భవనంలో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున యోగా సభ్యులు, వ్యాపారులు, సామాజిక కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు హాజరై చైర్మన్‌కు శు భాకాంక్షలు తెలిపారు.

నిత్య యోగ సాధన సమితి గురువు మత్స్యగిరి నరహరి, అర్థిదారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో చైర్మన్ దిలీప్ కుమార్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. స్థానిక వ్యక్తి మున్సిపల్ చైర్మన్ పదవిని అలంకరించడం జమ్మికుంట ప్రజలకు గర్వకారణమని వారు పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా వార్డు కౌన్సిలర్‌గా ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేసిన అనుభవం ఆయనకు ఉందని, అదే అనుభవం ఇప్పుడు పట్టణ సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

పట్టణాభివృద్ధి -- ప్రజారోగ్యం ప్రాధాన్యం

కార్యక్రమంలో మాట్లాడిన పలువురు ప్రముఖులు, జమ్మికుంట పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో మౌలిక వసతుల విస్తరణ, రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్య వ్యవస్థ బలోపేతం, తాగునీటి సరఫరా మెరుగుదల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి





పెట్టాలని కోరారు. ముఖ్యంగా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సానిటేషన్ కార్యక్రమాలు, చెత్త నిర్వహణ, కాలువల శుభ్రత, దోమల నివారణ చర్యలను పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. యోగా గురువు మత్స్యగిరి నరహరి మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా కీలకమని, మున్సిపాలిటీ సహకారంతో పట్టణంలోని పార్కులు, కమ్యూనిటీ హాల్స్‌లో యోగా శిబిరాలు నిర్వహిస్తే మరింత మంది లాభపడతారని తెలిపారు.

మెరుగైన పాలన -- అందరికీ అభివృద్ధి

జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బచ్చు భాస్కర్ మాట్లాడుతూ, మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన దిలీప్ కుమార్ పట్టణ ప్రజలకు పారదర్శక, ప్రజాకేంద్రీకృత పాలన అందించాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూడాలని, అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు నిజంగా అర్హులైన వారికి చేరేలా చూడాలని సూచించారు.

వ్యాపారులు బచ్చు వీరలింగం, అయిత యుగేందర్, అర్థిదారులు రామ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కందాల తిరుపతి వీరారెడ్డి తదితరులు మాట్లాడుతూ, గతంలో వార్డు కౌన్సిలర్‌గా దిలీప్ చేసిన సేవలను కొనియాడారు. భవిష్యత్తులో పట్టణాభివృద్ధి కార్యక్రమాల్లో తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

చైర్మన్ స్పందన సన్మానానికి స్పందించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం తన ప్రధాన బాధ్యత అని తెలిపారు. జమ్మికుంట పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని, పారదర్శక పాలనతో ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరిస్తానని అన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో మౌలిక వసతుల అభివృద్ధి, సానిటేషన్ మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు, తాగునీటి సరఫరా, పార్కుల అభివృద్ధి వంటి అంశాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రజల సహకారం ఉంటే అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో యోగా సభ్యులు చిదురాల శ్రీనివాస్, లక్ష్మీ జిరాక్స్ రమేష్, డీలర్ వెంకన్న, ముంజల స్వామి గౌడ్, ముక్కా జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సౌహార్ద వాతావరణంలో ముగిసింది.

# మృతురాలి కుటుంబానికి అండగా ఎస్‌బీఐ లైఫ్

**– రూ. 3.25 లక్షల బీమా చెక్కు పంపిణీ**

**భారతీయ వెలుగు ప్రతినిధి వీణవంక, ఫిబ్రవరి 19:** వీణవంక మండలంలోని, కోర్కల్ గ్రామానికి చెందిన బుడిగే లింగమ్మ కుటుంబానికి ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ అండగా నిలిచింది. గత మూడు సంవత్సరాల క్రితం లింగమ్మ ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్‌లో 'స్మార్ట్ బచత్ ప్లాన్' కింద ఏటా రూ. 15,000 చెల్లించేలా పాలసీ తీసుకున్నారు. అయితే, దురదృష్టవశాత్తూ ఆమె పాము కాటుకు గురై అకాల మరణం చెందారు. బాధిత కుటుంబాన్ని




ఆదుకునేందుకు ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ వారు ముందుకు వచ్చి, మృతురాలి భర్త బుడిగే కొమురయ్యకు రూ. 3.25 లక్షల విలువైన బీమా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ టెరిటరీ మేనేజర్ భీమని రమేష్ బాబు తన చేతుల మీదుగా ఈ చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆపద సమయంలో బీమా పాలసీలు కుటుంబాలకు ఆర్థిక భరోసానిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ పూదరి రమ్యకృష్ణ అనిల్, ఎస్‌బీఐ లైఫ్ మిత్ర కర్ర రమణారెడ్డి మరియు బాధిత కుటుంబ

# మొక్కు చెల్లించిన తిప్పారపు..

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 19:** రామగుండం మేయర్ గా మహంకాళి స్వామి, కార్పొరేటర్ గా తిప్పారపు మానస, శరత్ గెలిస్తే 101 కొబ్బరికాయలు కొడతా అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ మొక్కుకున్నారు. అనుకున్న విధంగా వారు గెలుపొందడంతో గురువారం స్థానిక గౌతమినగర్ లోని షిరిడి సాయిబాబా దేవాలయంలో 101 కొబ్బరికాయలు కొట్టి తన మొక్కు చెల్లించుకున్నాడు. తను పిలుగనే వచ్చిన మేయర్ మహంకాళి స్వామికి తిప్పారపు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,





వడ్లూరి రవి, ధూళికట్ట సతీష్, నాగరాజు, దాసరి విజయ్, బొమ్మక రాజేష్, సింహాచలం, మద్రి సంపత్, ఆకుల అరుణ్, రామ్మోహన్, సమ్మెట సప్న, శ్రావణ్, వంశీ, సిద్ధు, విజ్ఞాన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్ జమ్మికుంటలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా

**– గురూజీ జయంతి సందర్భం --**
**దేశభక్తి, సంస్కారాల సందేశం**

**భారతీయ వెలుగు ప్రతినిధిజమ్మికుంట, ఫిబ్రవరి 19:** శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం లో గురువారం (19-02-2026) చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి మాధవ సదాశివ్ గోల్వాల్కర్ (గురూజీ) జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో, దేశభక్తి ఉత్సాహంతో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం కాషాయ పతాకాలతో, భారతమాత చిత్రాలతో, శివాజీ మహారాజ్ మరియు గురూజీ చిత్రపటాలతో అలంకరించబడింది. విద్యార్థుల దేశభక్తి నినాదాలతో వాతావరణం మారుమోగింది. కార్యక్రమం ప్రారంభంలో శివాజీ మహారాజ్ మరియు గురూజీ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి దీపప్రజ్వలన చేశారు. అనంతరం దేశభక్తి గీతాలాపనతో కార్యక్రమం ప్రారంభమైంది.

చిన్నారి లక్ష్మీ విహాన్ ఆకట్టుకున్న శివాజీ వేషధారణ

ఈ సందర్భంగా పాఠశాల చిన్నారి లక్ష్మీ విహాన్ ఛత్రపతి శివాజీ మహారాజ్ వేషధారణలో అందరినీ ఆకట్టుకుంది. రాజసంగా కిరీటం, ఖడ్గం, సంప్రదాయ దుస్తులతో వేదికపైకి వచ్చిన ఆమె, శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, స్వరాజ్య స్థాపన లక్ష్యాన్ని ప్రతిబింబించే సంభాషణలు



వినిపించి చప్పట్ల వర్షం కురిపించుకుంది. చిన్నారులలో దేశభక్తి, సంస్కార విలువలు పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఉపాధ్యాయులు తెలిపారు.

విద్యార్థుల ఉపన్యాసాలు -- చరిత్రకు వందనం

విద్యార్థులు శివాజీ మహారాజ్ జీవితం, పరాక్రమం, వ్యూహాత్మక నైపుణ్యం, స్త్రీ గౌరవ పరిరక్షణ, న్యాయపాలన వంటి అంశాలపై ప్రసంగాలు చేశారు. అలాగే గురూజీ మాధవ సదాశివ్ గోల్వాల్కర్ భారతీయ సంస్కృతి పరిరక్షణలో చేసిన సేవలను వివరించారు. దేశసేవకు




అంకితభావంతో పనిచేసిన మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులు పిలుపునిచ్చారు.

ప్రధానాచార్యుల సందేశం

పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ మాట్లాడుతూ, హిందూ ధర్మ పరిరక్షణ మరియు స్థాపనలో శివాజీ మహారాజ్ విశిష్ట పాత్ర పోషించారని పేర్కొన్నారు. చిన్న వయసులోనే దేశభక్తి, ధర్మనిరతిని అలవరచుకున్న శివాజీ మహారాజ్ భారత చరిత్రలో చిరస్మరణీయుడని అన్నారు. శివాజీ తల్లి జిజాబాయి తన కుమారుడిని ధైర్యవంతుడిగా, న్యాయపరుడిగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించిందని



తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల్లో మంచి సంస్కారాలు నాటితే వారు భవిష్యత్తులో సమాజానికి మార్గదర్శకులవుతారని పేర్కొన్నారు.

గురూజీ మాధవ సదాశివ్ గోల్వాల్కర్ దేశ ఏకత్వం, సాంస్కృతిక చైతన్యం కోసం కృషి చేసిన మహనీయుడని, యువత ఆయన ఆశయాలను ఆచరించాలని సూచించారు.

సాంస్కృతిక కార్యక్రమాలు -- దేశభక్తి గీతాలు

కార్యక్రమంలో విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. కొందరు విద్యార్థులు శివాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా చిన్న నాటిక ప్రదర్శించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థుల చేత తయారు చేసిన శివాజీ చిత్రాలు, సూక్తులు ప్రదర్శించారు.

భారీగా పాల్గొన్న ఆచార్యులు, పోషకులు

ఈ కార్యక్రమంలో పాఠశాల ఆచార్యులు, విద్యార్థులు, పోషకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తల్లిదండ్రులు పిల్లల ప్రతిభను అభినందించారు. కార్యక్రమం చివర్లో స్వీట్లు పంపిణీ చేసి జయహో శివాజీ నినాదాలతో ముగించారు.

దేశభక్తి, సంస్కార విలువలు, చరిత్ర పట్ల గౌరవం పెంపొందించేలా ఈ జయంతి వేడుకలు జమ్మికుంటలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# అధికవడ్డీ రుణాలపై వడ్డీ తగ్గింపు

**– ఏటా 2వేల కోట్లు ఆదా అయ్యేలా చర్యలు**
**– మైనింగ్ శాఖలో 33 శాతం ఆదాయం మెరుగు**
**– ఎక్సైజ్ శాఖలో 24 శాతం ఆదాయం పెరుగుదల**
**– ఒక్క ఓటుతో ఎన్నో అభివృద్ధి, సంక్షేమాలను చేపట్టాం**
**– వైసీపీ నెవర్ ఎగైన్.. కూటమి వన్స్ ఎగైన్'**
**– జగన్ రాష్ట్రానికి అతి ప్రమాదకరమని ప్రచారం జరగాలి**
**– అసెంబ్లీలో బడ్జెట్ సమాధానంలో మంత్రి పయ్యావుల కేశవ్**

అధిక వడ్డీలతో తెచ్చిన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించేలా సంప్రదింపులు జరుపుతున్నామని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. సుమారు రూ.2 వేల కోట్ల మేర వడ్డీలు తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఏడాదికి రూ.2 వేల కోట్లు ఆదా అయితే.. చాలా పథకాలు సమర్థవంతంగా అమలు చేయవచ్చన్నారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే మైనింగ్ శాఖలో 33 శాతం, ఎక్సైజ్ శాఖలో 24 శాతం ఆదాయం పెరిగిందని వివరించారు. గత ప్రభుత్వంలో గనులు, ఎక్సైజ్ ఆదాయం తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్లిందని వైసీపీపై పయ్యావుల విమర్శలు గుప్పించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌పై జరిగిన చర్చలో భాగంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో సమాధానం ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూనే.. వైసీపీ గత పాలనపై మంత్రి మండిపడ్డారు. 'వైసీపీ నెవర్ ఎగైన్.. కూటమి వన్స్ ఎగైన్' అంటూ పయ్యావుల వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి వైసీపీ హానికరం అనే స్టాట్యూటరీ వార్నింగ్ నిరంతరం ఇస్తూనే ఉండాలని స్పష్టం చేశారు. ఇజ్రాయిల్ దేశస్థుల తరహాలో ప్రజలు కూడా మన రాష్ట్రం అనే భావనను పెంపొందించుకోవాలని సూచించారు.

కూటమి జరిపిన భూ కేటాయింపుల వల్ల కలిగిన లాభాలను.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిపిన భూ కేటాయింపుల వల్ల కలిగిన నష్టాలను మంత్రి సభలో ఏకరువు పెట్టారు. సీఎం చంద్రబాబు హయాంలో భూములు కేటాయిస్తే... కియా, హెచ్‌సీఎల్, అశోక్ లేలాండ్, హీరో కంపెనీ, టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ ఏఐ డేటా సెంటర్ వంటి సంస్థలు వచ్చాయని తెలిపారు. వైసీపీ హయాంలో ఇచ్చిన భూముల్లో ఒక్క కంపెనీ కూడా రాలేదని గుర్తుచేశారు. లేపాక్షి నాలెడ్జ్ హబ్, వ్యాన్ పిక్, బ్రాహ్మణి స్టీల్స్‌కు భూములిచ్చినా.. ఒక్క ఎంఎస్ఎంఈ కూడా రాలేదని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు.

# హిందూపురంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

**– పలు కార్యక్రమాలు ప్రారంభించిన బాలయ్య**

ప్రముఖ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గంలో పర్యటించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా నియోజకవర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం భూమి పూజ, శంకుస్థాపన చేశారు. తొలుత లేపాక్షి మండలం మనేంపల్లిలో రూ.2.60 కోట్లతో ఏర్పాటు చేయనున్న బీటీ రోడ్డుకుబాలకృష్ణ భూమి పూజ చేశారు. స్వయంగా ప్రొక్లెయిన్ ఆపరేట్ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం మండలంలోని పులమతి చెరువులో పూజలు నిర్వహించి జలహారతి ఇచ్చారు. ఇటీవల హంద్రీనీవా నీటితో నియోజకవర్గంలోని చెరువులను నింపిన నేపథ్యంలో ఎమ్మెల్యేకు ప్రజలు కృతజ్ఞతలు చెప్పారు. సేవా కార్యక్రమాలతో, తన సొంత నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ తీరిక లేకుండా గడుపుతున్నారు. అయితే తాజాగా హిందూపూర్ లో రెండు రోజుల పర్యటన నిమిత్తం వచ్చిన బాలయ్య అక్కడ పలు అభివృద్ధి పనుల కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. జనంతో మమేకమై కాలనీల్లో కలియ తిరిగారు.

Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131